ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 295 విజయవాడ, ఏప్రిల్ 28, 1969 సోమవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
1 నెలకొరకు	3-75	5-00
మూడు నెలలకు	11-25	15-00
ఆరు నెలలకు	22-50	30-00
1 సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నం. 324 విజయవాడ-2.

శునకానికి "ఆస్కార్ అవార్డు"

కాన్‌బెరా, ఏప్రిల్ 27—ఆస్ట్రేలియా ప్రభుత్వం టెలివిజన్‌లో చక్కగా నటించే శునకానికి "ఆస్కార్ అవార్డు"ను ప్రకటించింది. ఆస్ట్రేలియా టెలివిజన్‌లో సంవత్సరానికి రెండు వందల శునకాలు నాటకాలు మొదలైనవాటిలో పాల్గొంటాయి. ఈ యేడాది ఒక అల్సేషియన్ కుక్కకు ఈ బహుమతి లభించింది.

కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి కృషి

పార్టీలో, ప్రభుత్వంలో తగుమార్పులురావాలని శ్రీ నిజలింగప్ప సూచన

ప్రస్తుత క్లిష్ట సమయంలో స్వల్ప విషయాలపై విభేదాలు తగవని ఫరీదాబాద్ కాంగ్రెసు అధ్యక్షపీఠంనుంచి హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్ సమైక్యాన్ని కాపాడుతూ తెలంగాణాకు పరిష్కారాన్ని కనుగొనడం సాధ్యంకాగలదని ఆశాభావం

నెకిరామ్‌శర్మ నగర్, ఏప్రిల్ 27—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ పార్టి 72 వ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ సంస్థ క్షీణించి పరిస్థితులను ఇనుమడింపజేసి, రానున్న జనరల్ ఎన్నికలలోగా దాన్ని పటుతరం కావించడానికి పార్టీ స్థాయిలో, ప్రభుత్వం స్థాయిలో సమగ్రమైన మార్పులు ప్రవేశపెట్టడం అవసరమని సూచించాడు.

కాంగ్రెసు వాదులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్టు హెచ్చరిస్తూ, సమష్టి ప్రమాదం సంభవించినప్పుడు స్వల్ప విషయాలపై విభేదాలు తగవని ఆయన హితవు చెప్పారు.

పార్టీ దశసూత్ర ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచాలని కేంద్రానికి, కాంగ్రెసు వైదొలగవలసిన రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తూ పబ్లిక్ రంగంలో భారీ పరిశ్రమలను స్థాపించే విషయమై పునరాలోచన జరగాలని శ్రీ నిజలింగప్ప ప్రతిపాదించాడు.

తెలంగాణా ఆందోళనను గురించి, బొంబాయిలో ఇటీవల శివసేన సాగించిన దౌర్జన్యకాండను గురించి ప్రస్తావిస్తూ, భాషాప్రయుక్త రాష్ట్రాలను రద్దుచేసి, ఆర్థిక ప్రాతిపదికపై దేశాన్ని పునర్నిర్మించడం సముచితం కాగలదేమోనన్న భావం తనకు తరచుగా కలుగుతున్నట్టు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రోద్యమంవల్ల కలుగగల ప్రమాదాలను గుర్తించాలని తెలంగాణాలోని కాంగ్రెసు వాదులకు, ఇతరులకు విజ్ఞప్తిచేస్తూ, వ్యక్తిగత ప్రయోజనాలకంటె సంస్థ ప్రయోజనాలు అధికతరమైనవిగా భావించాలని కాంగ్రెసు అధ్యక్షుడు ఉద్బోధించారు.

పార్టీ క్రియాత్మకమైన కార్యక్రమాన్ని రూపొందించి, 1972 గా అమలుపరచాలని శ్రీ నిజలింగప్ప కోరాడు. అట్టి కార్యక్రమ లక్ష్యాలు రెండు విధాలుగా వుండాలని, సమాజంలోని దుర్బల వర్గాలకు విస్తృతమైన ప్రయోజనాలు కలిగించడం మొదటిదనీ, తాను చేసిన వాగ్దానాలను, హామీలను అమలు పరచడంలో కాంగ్రెసు ఎన్నటికీ విఫలం కాలేదని ప్రజలకు నమ్మబెట్టడం రెండవదని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

వారి వాయకులపై ముఖ్యంగా అధికారం వున్న వారిపై దాడిచేసిన కాంగ్రెసు వాదుల పోకడలను విశదంగా వివరిస్తూ, కాంగ్రెసు సంస్థలో వున్న ఈ కొట్టుమిట్టు పెద్దలవున్న ఇతరులకు కాంగ్రెసు పార్టీలో, దాని నాయకులలో పిరోతీవ్రమైన లోపాలు కలదనే భావాన్ని ప్రజాబాహుళ్యంలో సృష్టించినవారని ఆయన ఆరోపించారు.

పార్టీ గౌరవ మర్యాదలు దెబ్బతినడానికి మరొక కారణాన్ని పేర్కొంటూ, ఉత్తమమైన, ఆకర్షకమైన కార్యక్రమాలను ఎన్నింటిని అమోదించినా వాటిని ఏనాడు పూర్తిగా అమలు పరచలేకపోతున్నామని ఆయన అంగీకరించారు.

గిరాకీ, ఉత్పత్తి సామర్థ్యాన్ని లెక్కలోకి తీసికొనకుండా పబ్లిక్ రంగంలో భారీ పరిశ్రమలను నెలకొల్పరాదని ఆయన కాంగ్రెసు వాదులను కోరాడు.

ప్రయివేట్ రంగంలో చాలా ఉత్పత్తి జరిగిన పక్షంలో దాన్ని ప్రోత్సహించడానికి కూడా వెనుకాడరాదని ఆయన సూచించాడు.

వాస్తవానికి అరికట్టబోతున్నదనే విషయాన్ని ఒప్పుకుంటూ, ఈ ధోరణులపట్ల విరసన పూర్వకంగా పట్టి వివాదాలు చేయడం నిష్ప్రయోజనమని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నాడు.

పారిశ్రామికాభివృద్ధికి భంగం కలుగకుండా గుత్త సంస్థల పెరుగుదలను అరికట్టవలసిన అవసరాన్ని వివరిస్తూ, ఎట్టి పరిస్థితులలోనైనా సత్వర పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి కృషి జరగాలని శ్రీ నిజలింగప్ప ఉద్బోధించాడు. వ్యవసాయంలో పరిశ్రమలు నెలకొల్పాలి. వాటిని పూర్తిగా ప్రోత్సహించాలని ఆయన కోరాడు.

కంట్రోల్స్, లైసెన్సింగ్ గురించి పేర్కొంటూ, అవి అవినీతి ప్రబలడానికి కారణమైనాయని, అనివార్యమైన పరిస్థితి ఏర్పడితేతప్ప వాటిని ఎంత త్వరగా తొలగిస్తే అంతశ్రేయస్కరమని శ్రీ నిజలింగప్ప ప్రకటించాడు.

నిత్యావసర వస్తువుల ఉత్పత్తిరంగంలో పబ్లిక్, ప్రయివేటు రంగాలమధ్య పోటీ వాంఛనీయమని ఆయన అన్నాడు.

ఇండియాలో సహకారంపట్టగొరే దేశంలో లేక దేశాంతో ఉత్పత్తి కృషిలో పాలుపంచుకునే పథకాలను రూపొందించాలని తాను

(మిగతా 6 వ పేజీలో)

వచ్చే ఎ.ఐ.సి.సి. సమావేశం

బెంగుళూరులో జరపాలని వర్కింగ్ కమిటీ నిర్ణయం

నెకిరామ్ నగర్, ఏప్రిల్ 27—

అఖిలభారత కాంగ్రెసు కమిటి వచ్చే సమావేశం బెంగుళూరులో జరుగుతుంది.

ఈ సమావేశం వచ్చే మూడు, నాలుగు మాసాలలో జరగవచ్చునని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ చెప్పాడు.

పార్టీ పునర్వ్యవస్థీకరణ పరిశీలనకు ఏర్పడిన ఉపసంఘం నివేదికను, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలవారు ఇతరులతోపాటు బెంగుళూరు సమావేశంలో చర్చించాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

చతుర్థ ప్రణాళిక అమలుకు కాంగ్రెసువాదుల తోడ్పాటు

ఫరీదాబాద్ మహాసభ విషయ నిర్ణయ సంఘం సమావేశంలో ప్రధాని విజ్ఞప్తి

రాష్ట్ర, జిల్లా, పట్టణ స్థాయిలలో కూడా పథకాలను గురించి కార్యకర్తలు చర్చించి, సిఫారసులు చేయాలని సూచన

నెకిరామ్‌శర్మనగర్, ఏప్రిల్ 27—

చతుర్థ ప్రణాళిక జయప్రదంగా అమలు జరగడానికి తోడ్పడవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తిచేశారు.

చతుర్థ ప్రణాళిక జాతీయ ప్రణాళికగాని, కేంద్రానికో లేదా రాష్ట్రాలకో సంబంధించినట్టిది కాదని ఆమె స్పష్టంచేశారు.

విషయ నిర్ణయ సంఘం సమావేశంలో శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉపన్యాసం ప్రసంగిస్తూ చతుర్థ ప్రణాళిక పెట్టుబడి లక్ష్యాలను గురించి వివరించారు.

చతుర్థ ప్రణాళిక లక్ష్యం స్వయంపోషకత్వాన్ని సాధించడమేనని ఆమె చెప్పారు.

రెండు సంవత్సరాల కాలంలో ఆహార వ్యవసాయ దిగుమతులను స్వస్తి చెప్పాలని ప్రణాళికా కాలంలో రెండున్నర సంవత్సరాలకు మాత్రమే విదేశీ సహాయం తీసుకోవాలని ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకొన్నట్టు ప్రధాని వివరించారు.

ప్రణాళికలో వ్యవసాయానికి, ఇరిగేషన్ పథకాలకు అధిక ప్రాధాన్య మివ్వడం జరిగినదని ప్రధాని అంగీకరిస్తూ, అయితే ఎంతోకాలంగావున్న ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి ఈ కేటాయింపులు దోహదపడవని పేర్కొన్నారు.

"ఆశించినంత అభివృద్ధి జరగలేదు"

దేశంలో ఎటి వుత్పత్తి అభివృద్ధి జరగలేదన్న వాదనలను ప్రధాని త్రోసిపుచ్చారు. గత కొన్ని పొరపాట్లు జరిగినమాట వాస్తవమే. వుత్పత్తి అభివృద్ధి కూడా ఆశించినంతగా జరగలేదని ప్రధాని అన్నారు.

రాష్ట్ర, జిల్లా, పట్టణ కాంగ్రెసు కమిటీల స్థాయిలో చర్చలు

ప్రణాళికను గురించి కాంగ్రెసు పార్టి ప్రదేశ్ కాంగ్రెసు, జిల్లా, పట్టణ కమిటీల స్థాయిలలో చర్చలు జరిపి సిఫారసులు చేయాలనీ, ఈ సిఫారసులను ఎ.ఐ.సి.సి.లో తర్వాత చర్చించవలసిందని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ప్రాంతీయ అసమానతలను స్వల్ప కాలంలో తొలగించడం సాధ్య పడదని ఆమె చెప్పారు.

ప్రభుత్వరంగం ప్రాధాన్యం

ప్రభుత్వం రంగం ప్రాధాన్యాన్ని ప్రభుత్వ గుర్తించకపోలేదనీ, ప్రభుత్వ రంగంలోని సంస్థల నిర్వహణను మెరుగుపరిచడానికి తగు చర్యలు గైకొంటున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలియజేశారు.

డీలర్లు కావలెను

కృష్ణా, గుంటూరు, తూర్పు మరియు పశ్చిమగోదావరి జిల్లాలలో క్రిషి కంపెనీ తయారుచేయుచున్న, డీసెల్ పవర్ టిల్లర్లను విక్రయించుటకుగాను డీలర్లు కావలెను. వ్యవసాయ పరికరములు విక్రయించుటలో అనుభవమున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పలుకుబడి, షో రూమ్, సర్వీసు వసతులు గలవారికి మంచి భవిష్యత్తు కలదు. విపరీతమైన పెంటనే క్రిషి ఇంజిన్స్, ప్రైవేట్ లిమిటెడ్, సనత్‌నగర్, హైదరాబాద్-18 కు వ్రాయండి.

"స్వయం పోషకం కాగల ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలి"

భారతీయ జనసంఘం 15 వ మహాసభ అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ బాజ్‌పాయ్ ఉద్ఘాటన

తెలంగాణా సమస్య పరిష్కారానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయడం అనవసరమని స్పష్టీకరణ

బొంబాయి, ఏప్రిల్ 27—

దేశంలో స్వయంకృషిపై ఆధారపడదగిన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచాలని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ బాజ్‌పాయ్ అన్నారు.

భారతీయ జనసంఘ్ 15 వ అఖిలభారత వార్షిక సదస్సులో అధ్యక్షోపన్యాసం చేస్తూ దేశంలో నేటి రాజకీయ, ఆర్థిక పరిస్థితిపై సమగ్రమైన, సమీక్షచేస్తూ, రాజకీయంగా దేశంలో అనిశ్చితమైన అస్థిరమైన, వాతావరణం ఏర్పడివున్నదని ఆయన విచారం వ్యక్తపరచారు.

దేశంలో పరిమితమైన వనరులను స్వల్ప వ్యవధిలో ఉచితమైన రీతిలో వినియోగించే విధిత్తం ఆర్థిక విముక్తీకరణం అవసరాన్ని బాగుగా గుర్తించాలి. మనకు భూమి, కావలసినంత మనుష్యశక్తి ఉన్నవి. సాంకేతిక అర్హతలుగల ప్రజలకు కొరతలేదు. వీటి నన్నిటిని సముచితంగామనం వినియోగించుకొంటేనను ఆర్థిక పరిస్థితిలో త్వరలో మంచి అభివృద్ధిని సాధించగలం అని ఆయన అన్నారు.



శ్రీ బాజ్‌పాయ్

(మిగతా 6 వ పేజీలో)

రాజకీయ పరిస్థితి

కాంగ్రెసు పార్టి దిగజారిపోతున్న ధోరణిదానికి ప్రత్యామ్నాయంగా ఏ ఇతర జాతీయ పార్టి ఏర్పడ కలగకపోవడం భారత రాజకీయ వాతావరణంలో ఆందోళనను, అనిశ్చితత్వాన్ని కలిగిస్తున్నవని ఆయన అన్నారు.

భారత రాజ్యాంగం

"వివిధ రాష్ట్రాలు ప్రస్తుతం అనుభవిస్తున్న రాజకీయ స్వయం ప్రతిపత్తి పరిధిగా హెచ్చింపడాన్ని జనసంఘ్ వ్యతిరేకిస్తున్నది.

గవర్నర్లను ఎన్నుకోవాలన్న అభ్యర్థనను, అసలు గవర్నర్ పదవినే రద్దుచేయాలన్న మాటనను "భారతజాతి ఐక్యతి ప్రాతిపదికపై మేము వ్యతిరేకిస్తున్నాము."

తెలంగాణా సమస్య

"ఉద్వేగపూరితులైన తెలంగాణా యువజనుల పట్ల నాకు సానుభూతి వుంది. వారికి ఆందోళన కలిగిస్తున్న అనుభూతులను నేను అర్థం చేసుకొనగలను. అయితే వారు తమకు గరమైన విచారం కలిగిస్తున్న సమస్యలే మొత్తం దేశాన్ని పీడిస్తున్నవనే విషయం మరువరాదు. భవిష్యత్తులో ఏర్పడనున్న అనిశ్చిత, అయోమయ పరిస్థితికి మూలన తరం అంతా కలవడం చెందుతున్నది.

చిన్న రాష్ట్రాలు

కాలానుగతంగా జెలశేగే ప్రజాందోళనలను తలదన్ని, రాజకీయ ఒత్తిడులకులోనయి కొత్త రాష్ట్రాలను సృష్టించడం కంటె మొత్తం భారత రాజకీయ వలయాన్ని సమస్యలను పరిశీలించేందుకు ఒక కొత్త సంస్థాన్ని నియమించడం ఎంతైనా సమంజసం.

మల్లపురం జిల్లా

మలపురం జిల్లాను ఏర్పాటు చేయాలని కేరళ ముస్లింలీగ్ చేసిన అభ్యర్థనవల్ల దేశవ్యాప్తంగా ముస్లింలందరు హర్షిస్తడం

విషయ నిర్ణయ సంఘం సభనుంచి శ్రీ లక్ష్మణ్ వాకౌట్

ప్రసంగించడానికి అనుమతి లభించనందుకు నిరసనగా

నెకిరామ్‌నగర్, ఏప్రిల్ 27— రాజకీయ పరిస్థితిని గురించి సమర్పించిన నివేదిక చర్చ సందర్భంలో ప్రసంగించడానికి తనకు అవకాశ మివ్వనందుకు నిరసనగా విషయ నిర్ణయ సంఘం సమావేశంనుంచి ఆంధ్ర ప్రదేశ్ మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడు వాకౌట్ చేశారు.

ఈ విదేశకలో తాను ఒక సవరణ ప్రతిపాదించినందువల్ల తన భావాలను తెలియజేయడానికి తనకు అవకాశ మివ్వాలని శ్రీ లక్ష్మణ్ వాదించారు.

చర్చను ముగిస్తూ తీర్మానం ప్రతిపాదించబడింది. నేడు ఇందులు సుముఖంగా వున్నారని, అందువల్ల శ్రీ లక్ష్మణ్ ప్రసంగించడానికి తాను అవకాశ మివ్వజాలనని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

కలకత్తా, ఏప్రిల్ 27— ఇండియా పాకిస్తాన్ దేశాల మధ్య సౌహార్దత పాదుకొల్పడానికి తీవ్ర ఉద్రిక్తతల సడలింపుకు కృషి జరగాలని ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో వక్తలందరు కోరారు.





1969 ఏప్రిల్ 28 సోమవారం
శ్రీ హేమ్మనామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశి
ఏకాదశి: సా॥ 5–04 పుష్య: సా॥ 5–14
వర్జ్యం: రా॥ 12–28 నుంచి 2–04 వరకు

1969 ఏప్రిల్ 29 మంగళవారం
శ్రీ హేమ్మనామ సంవత్సర వైశాఖ శుద్ధ ద్వాదశి
ద్వాదశి: సా॥ 4–30 ఉత్తర: సా॥ 5–21
వర్జ్యం: రా॥ 1–33 నుంచి 3–07 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

కాంగ్రెసు భవిష్యత్తు

మన దేశంలోని రాజకీయ సంస్థలలో ఇప్పటికికూడా కాంగ్రెసుదే అగ్రస్థానం. ఫరీదాబాద్ కాంగ్రెసు మహాసభ అధ్యక్షపీఠం నుంచి శ్రీ నిజలింగప్ప చెప్పిన ఈ మాట కాదనరానట్టిది.

కాని, కాంగ్రెసువారిలోనే కొందరు కాంగ్రెసును, దాని నాయకులను విమర్శించడం పీరులుగా చెల్లవలెనన్న ఆకాంక్షతోనే అని ఆయన విసిరిన విసురును హర్షించలేము.

ఒకనాటి కాంగ్రెసు ఈనాటి కాంగ్రెసు కాదని శ్రీ నిజలింగప్ప సయితం అంగీకరించారు. దాని పూర్వప్రతిష్ఠను పునరుద్ధరించవలెనని చెప్పడంద్వారా ఈనాటి కాంగ్రెసు వెనకటి కాంగ్రెసు కాదన్న సంగతిని ఆయన స్వయంగా అచ్చుకున్నారు.

అయినప్పుడు, కాంగ్రెసును విమర్శించడం ఒక ఫ్యాషన్‌గా పరిణమించినందునే దాన్ని విమర్శిస్తున్నారని ఆయన చెప్పడం ఎంతవరకు సబబు? ప్రజాదృష్టిని ఆకర్షించడానికే, "పీరులు"గా చెల్లడానికే దాన్ని విమర్శిస్తున్నారనడం ఎంతవరకు సమంజసం?

కాంగ్రెసులో ఎంత అవినీతి ప్రవేశించలేదు? ఎంత కపటం ప్రవేశించలేదు? ఎంత స్వార్థం, ఎంత నైచ్యం ప్రవేశించలేదు? నేటి దాని సభ్యత్వంలోనే అధిక భాగం కేవలం "[illegible]" (హుళక్కి) సభ్యత్వం కాదా? నిన్న ఫరీదాబాద్‌లోనే ఒక ప్రసంగాన్ని చేస్తూ శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసులో ప్రవేశించిన "హిపొక్రసీస్"లో అన్నింటికంటె పెద్ద "హిపొక్రసీ" ఈ "బోగస్" సభ్యత్వం అని చెప్పలేదా?

కాంగ్రెసు సంస్థ పునాదులలోనే ఇంతగా "హిపొక్రసీ" ప్రవేశించినప్పుడు దాని పట్ల ప్రజావిశ్వాసం నానాటికి సన్నగిలిపోవడం అబ్బురమా?

ఎంతగా దానిపట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిలినా కాంగ్రెసు తన అగ్రస్థానాన్ని నేటికి కూడా నిలుపుకొనడం దాని స్థానాన్ని స్వీకరించగల మరొక రాజకీయ పార్టీ కానరాక పోవడంవల్లనే.

ఇప్పుడున్న అన్య రాజకీయ పక్షాలలో కొన్నిటి లక్ష్యాలు సంకుచితమైనవి కాగా, మరి కొన్ని అంతఃకలహాలవల్ల, ఇతర లోపాలవల్ల త్వరగాగాని, సక్రమంగాగాని వృద్ధిచెందడం లేదు.

మా దృష్టిలో నేటి మనదేశ దౌర్భాగ్యం కాంగ్రెసు స్థానాన్ని దేశం మొత్తంమీద స్వీకరించగల మరొక రాజకీయ పక్షం — ప్రగతిశీలంతో కూడిన రాజకీయపక్షం–లేకపోవడమే!

మన దేశంలోనే కాదు, ఏ దేశంలోనైనా, మన కాలంలోనే కాదు, ఏ కాలంలోనైనా— ఒకే పార్టీ వరసగా పది, పదిహేను సంవత్సరాలపాటు అధికారంలో వుంటే, దానిలో నైతిక బలహీనతలు, ఇతర దౌర్బల్యాలు ప్రవేశించడం కద్దు. గాంధి శిష్యులమని చెప్పుకున్నా, కాంగ్రెసువాదులు మానవమాత్రులే తప్ప మహాత్ములు కారు. కాంగ్రెసు సంస్థ ప్రస్తుతపు స్థితినుంచి బయటపడాలంటే, అది కొంతకాలంపాటు అధికారాన్ని కోల్పోవాలి. కొన్ని రాష్ట్రాలలోనే కాక, మొత్తం దేశంలోనే అధికారాన్ని అది కోల్పోవాలి, అప్పుడుగాని దానినుంచి అవకాశవాదులు, స్వార్థపరులు, పదవీ వ్యామోహపరులు నిష్క్రమించరు; అప్పుడుగాని అది పునీతం కాదు.

అధికారంనుంచి కాంగ్రెసు నిష్క్రమించి నప్పుడు దాని స్థానాన్ని స్వీకరించగల అట్టి పెద్ద పార్టీ దేశంలో ఈనాడు కానరారాదోవడం (ఇంతకుముందే మేము చెప్పినట్టు) మన దౌర్భాగ్యం.

ఈ దౌర్భాగ్యం ఇంతలో తీరగల సూచనలు కానరావడం లేదు కాబట్టి, కాంగ్రెసును పీతైనంతవరకు సంస్కరించడానికి ప్రయత్నించాలి. ఈ సంస్కరణ యత్నం కిందినుంచి కాక, పైనుంచి ప్రారంభం కావాలి. కాంగ్రెసు సభ్యులకంటె, దాని నాయకులే ప్రస్తుతం దానికి అప్రతిష్ఠ తెస్తున్నారు. వారే పదవీ వ్యామోహానికి లోనై, ఇతర ప్రలోభాలకు లోనై, ఎన్నెన్నో అప్రాచ్యపు పనులకు సన్నద్ధపడుతున్నారు.

కాంగ్రెసు తిరిగి కొంతవరకైనా బాగుపడాలంటే, దాని నాయకత్వంలో జిల్లా స్థాయి మొదలుకొని, రాష్ట్ర స్థాయి వరకు, ఆపైన అఖిల భారత స్థాయి వరకు ఎన్నదగు మార్పులు రావాలి. అప్పుడే కాంగ్రెసుకు కొంతవరకైనా భవిష్యత్తు.

"బలీయమైన కేంద్ర ప్రభుత్వం అవసరం"

కాంగ్రెసు మహాసభల ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ మితల్ అభిభాషణ

నెక్కిరామ్‌నగర్, ఏప్రిల్ 27— దేశ సమైక్య సమగ్రతలను బలీయమైన కేంద్ర ప్రభుత్వమే కాపాడగలదని హరియానా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, 72 వ కాంగ్రెసు మహాసభల అధ్యక్షుడు అయిన శ్రీ రామేశ్వరదేవ్ మితల్ తన అహ్వానసంఘఅధ్యక్షోపన్యాసంలో అన్నారు. అలాంటి ప్రభుత్వాన్ని కాంగ్రెసు పార్టీయే ప్రసాదించగలదని, ఆ ప్రభుత్వం మన గణతంత్రానికి కాంగ్రెసు పార్టీ పట్టగొమ్మగాను, సమర్థంగాను, శక్తివంతంగాను వుండాలని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలను ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని ఆయన సూచించారు.

కాంగ్రెసును పటిష్ఠం చేయడానికి తగు చర్యలను ఈ మహాసభ గైకొనగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పార్టీ పునర్నిర్మాణ సంఘం నివేదిక

ఎ.ఐ.సి.సి. సమావేశానికి నివేదించాలని నిర్ణయం

నెక్కిరామ్‌నగర్, ఏప్రిల్ 27 — కాంగ్రెసు మహాసభ విషయనిర్ణయ సంఘం పార్టీ పునర్నిర్మాణం విషయమై ఉపసంఘం సమర్పించిన నివేదికను ఎ. ఐ. సి. సి. భావి సమావేశానికి నివేదించాలని నేడు నిర్ణయించింది.

ఉపసంఘం ఇక్కడ రెండురోజులపాటు సమావేశాలు జరిపి నివేదికను తర్కించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పాదిక్ అలీఈమేరకు సూచన చేశారు.

బ్రహ్మంగారి తత్వాలు-2

ఎన్నికైన నను పోపొమ్మంటే
ఏమని తెల్పుదు లోకులకూ, పలుగాకులకూ,
దుర్మార్గులకూ, ఈ దుష్టులకూ?
పోవడానికా పదవికి వస్తిని?
పోవడానికా పీఠము పెడితిని?
పోకిరి మాటలు నే వింటానా?
పొమ్మనగానే పోతానా?
ఎన్నికైన నను పోపొమ్మంటే
ఏమని తెల్పుదు లోకులకూ, పలుగాకులకూ,
దుర్మార్గులకూ, ఈ దుష్టులకూ?

కాంగ్రెసు మౌలిక సూత్రాల ఆచరణకు దీక్షాయుత కృషి

ఆత్మవిశ్వాసంతో వినాశకర ధోరణినుంచి దేశాన్ని కాపాడాలని శ్రీ చావన్ ఉద్బోధ

రాజకీయ తీర్మానానికి విషయ నిర్ణయ సభ ఆమోదం

నెక్కిరామ్‌కర్మ నగర్, ఏప్రిల్ 27— కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయ సంఘం నేడు ఎట్టి మార్పు లేకుండా రాజకీయ పరిస్థితి గురించిన ప్రకటనను ఆమోదించింది

కాంగ్రెసు పార్టీ ఇంత కాలంగా విశ్వసిస్తున్న ప్రాథమిక కార్యక్రమాలను అమలు పరచడానికి చిత్తశుద్ధితో దీక్షాయుత కృషి జరపాలని హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ కాంగ్రెసు వాదులను ఉద్బోధించారు.

విషయ నిర్ణయ సభలో రాజకీయ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, జాయకుడుచేసే ధోరణిలో ఆలోచించరాదని. స్పర్థలను కలిగించే రాజకీయ విధానాలను తంపెట్టరాదని పరవిందికు వ్యక్తిగత దూషణకు, శీలహత్యకు అంతరాలమైన పద్ధతులను గురించి భావించరాదని శ్రీ చావన్ విజ్ఞప్తి చేశారు.

పార్టీ స్వభావాన్ని మార్చాలని, ఇతర పార్టీలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మాట్లాడడం "అవాస్తవికం అవివేకం"అని శ్రీ చావన్ అభివర్ణించారు.

ఆత్మ విశ్వాసానికి దారితీయగల ఇట్టి ధోరణినుంచి మనము విముక్తులము కావాలని, పార్టీ కార్యక్రమాన్ని ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తుంటు నమ్మకంతో ఇట్టి హేతికరమైన పోకడలనుంచి దేశాన్ని పార్టీని కాపాడాలికూడా ఆయన ఉద్బోధించారు.

ప్రాంతీయ దురభిమాన, కుల, మత, విచ్ఛిన్నకర శక్తులను నిర్మూలించాలని కాంగ్రెసు వాదులకు ఆవేదన పూర్వకమైన విజ్ఞప్తి చేస్తూ, అది కేవలం రాజకీయ పోరాటం మాత్రమేకాదని బహుముఖంగా సాగుతున్న యుద్ధమని శ్రీ చావన్ అభిభాషించారు.

మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న వాదన గురించి ప్రస్తావిస్తూ ఎవరేమి కలయికః ఎందుకు?" అని శ్రీ చావన్ ప్రశ్నించారు.

ఒక వైపున అతివాదపక్షంలోగా రెండు కమ్యూనిస్టు పార్టీలు, డెమొక్రాటిక్ సోషలిస్టులమని చెప్పుకొనే మరికొందరు వున్నారని రెండవ వైపున జనసంఘం స్వతంత్ర పార్టీలు మితవాద పక్షంగా వున్నాయని ఇందులో మొదటి వర్గం వాన్ సెక్యులర్ పార్టీలని, రెండవది యథాస్థితి కాపాడాలనేవని ఈ రెండురకాల పక్షంకు కాంగ్రెసుకు మధ్య ఎట్టి పోలికలు లేవని శ్రీ చావన్ వివరించారు.

కేంద్రం, రాష్ట్ర సంబంధాల గురించి ప్రస్తావిస్తూ స్వాతంత్ర్యం రాక పూర్వమే ఇట్టి సమస్య కలదని కాని, కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత అది కొత్త రూపాన్ని దాల్చిందని. కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య సంప్రతింపులు అవసరమని, దాన్ని ఎవరు కాదనలేరని శ్రీ చావన్ విపులీకరించారు.

మధ్యంతరం ఎన్నికల పరిణామ దృష్ట్యా 1972 లో కాంగ్రెసు పూర్తిగా పరాజయాన్ని పొందగలదని ఊహించడం సముచితం కాదని శ్రీ చావన్ అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బలపరుస్తూ 1967 లోను, మధ్యంతరం ఎన్నికలలోను గట్టిపరాజయం ఎదుర్కొన్నప్పటికి దేశంలో పాలు అధికతర ప్రమాద స్థితిలో పడినట్టు భయపడ వలసిన అవసరంలేదని అన్నారు.

1967లో మెజారిటీ రాని రాష్ట్రాలలో కూడా పార్టీలో కొట్టాది ప్రజలకు తిరిగి విశ్వాసం నెలకొనగలదని ఆయన అన్నారు.

పార్టీ కార్యక్రమాలు, విధానాలు పూర్తిగా అమలుజరిపిన, కాంగ్రెసువట్ల ప్రజలకు తిరిగిపూర్తి విశ్వాసం నెలకొనగలదని శ్రీబ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఇతర పార్టులతో కలసి కాంగ్రెసు పార్టి మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని ఆలోచించడం ప్రమాదకరం కాగలదని ఆయన అన్నారు.

రాష్ట్రాలకు మరికొద్దిపాటి అధికారాలు యివ్వడానికి రాజ్యాంగాన్ని సవరించ వలసిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చెప్పారు.

డాక్టర్ కరణ్‌సింగ్ సూచన

కేంద్ర హోం విమానయానశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ మాట్లాడుతూ యువ శిక్షణ కియుక్తులను నిర్మాణాత్మక కార్యక్రమాల పైన మళ్ళించడంలో పార్టీకిగల శక్తి సామర్థ్యాలపై దాని భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. యువజనకాంగ్రెసుకు తగినన్ని నిధులు లభ్యంకాకపోవడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

దాని పునర్నిర్మాణానికి ప్రముఖపాత్ర నిర్వహించవలసిన యువజనులకు సమాజంలో తగు స్థానం లభించకుండా ఎవరూ నిరోధించరాదని ఆయన అన్నారు

రామన్న దళాల కాలంలో దేశంలో అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించాలని కాంగ్రెసు పార్టి ప్రతిజ్ఞ తీసుకోవాలని డాక్టర్ కరణ్‌సింగ్ ఉద్బోధించారు.

నిరుద్యోగ సమస్య

నిరుద్యోగ సమస్యపై రామన్న కొద్ది మాసాలలోను పెక్కు ప్రదర్శనలు జరపడానికి కమ్యూనిస్టు సంయుక్త పోరాటపార్టి వారు కార్యక్రమాలకు తయారు చేస్తున్నారని కేంద్ర విద్యామంత్రి డాక్టరు వి. కె. ఆర్. రావు పేర్కొన్నారు.

"బలీయమైన కేంద్ర ప్రభుత్వం అవసరం"

కాంగ్రెసు మహాసభల ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ మితల్ అభిభాషణ

నెక్కిరామ్‌నగర్, ఏప్రిల్ 27— దేశ సమైక్య సమగ్రతలను బలీయమైన కేంద్ర ప్రభుత్వమే కాపాడగలదని హరియానా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, 72 వ కాంగ్రెసు మహాసభల అధ్యక్షుడు అయిన శ్రీ రామేశ్వరదేవ్ మితల్ తన అహ్వానసంఘఅధ్యక్షోపన్యాసంలో అన్నారు. అలాంటి ప్రభుత్వాన్ని కాంగ్రెసు పార్టీయే ప్రసాదించగలదని. ఆ ప్రభుత్వం మన గణతంత్రానికి కాంగ్రెసు పార్టీ పట్టగొమ్మగాను, సమర్థంగాను, శక్తివంతంగాను వుండాలని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలను ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని ఆయన సూచించారు.

కాంగ్రెసును పటిష్ఠం చేయడానికి తగు చర్యలను ఈ మహాసభ గైకొనగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ మురార్జీ దేశాయ్ పట్ల శ్రీ ధారియా విమర్శ

తీవ్రమైన విషయమని వర్కింగ్ కమిటీ భావన

క్రమశిక్షణను ఉల్లంఘించినవారిపై తగుచర్యలు గైకొనాలని శ్రీ నిజలింగప్పకు పలువురి విజ్ఞప్తి

నెక్కిరామ్‌కర్మనగర్, ఏప్రిల్ 27— కాంగ్రెసు విషయ నిర్ణయ సంఘం ఏర్పాటు చేసిన రాజకీయ, ఆర్థిక ఉప సంఘం సమావేశంలో శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ మోహన్ ధారియాల మధ్య జరిగిన వాగ్వివాదం చాలా తీవ్రమైన విషయంగా వర్కింగ్ కమిటీ అభిప్రాయపడింది.

క్రమ శిక్షణను ఉల్లంఘించినందుకు శ్రీ ధారియాపై తగు చర్య గైకొనాలని అధ్యక్షుడు నిజలింగప్పను వర్కింగ్ కమిటీ కోరింది.

ఆర్థిక అంశాల పరిశీలన ఉపసంఘానికి శ్రీ మురార్జీ అధ్యక్షుడుగా వుండడంలో పొరిత్యాన్ని గురించి శ్రీ ధారియా ప్రశ్నించడం తీవ్రమైనదని వర్కింగ్ కమిటీ అభిప్రాయపడింది.

ఈ అంశాన్ని గురించి వర్కింగ్ కమిటీ జరిపిన చర్చలో శ్రీ చంద్రశేఖర్ ప్రవర్తన కూడా ప్రస్తావనకు వచ్చింది.

ఆర్థిక, సాంఘిక న్యాయం విషయంలో ఉప సంఘం సమర్పించిన నివేదికను గురించి వర్కింగ్ కమిటీ గంటకు పైగా చర్చించింది. కాని విషయ నిర్ణయ సంఘానికి ఎట్టి సిఫారసు చేయలేదు.

చర్చ సందర్భంలో ఉత్పన్నమైన సమస్యలను గురించి బెంగుళూరులో జరగనున్న ఏ. ఐ. సి. సి. సమావేశంలో తిరిగి పరిశీలిస్తారు.

ఉపసంఘం సమావేశంలో చిన్న జరిగిన వాగ్వివాదాన్ని గురించి ముందుగా ప్రస్తావించిన పైనూడు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అల్వా అన్నారు.

క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తించిన వారిని శిక్షించకుండా విడిచి పుచ్చరాదని శ్రీ కామరాజ్, శ్రీ రామనుభగ్‌సింగ్, శ్రీ సి. బి. గుప్తా, శ్రీ వీరేంద్రపాటిల్ ప్రభృతులు కోరారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాత్రమే శ్రీ ధారియాను సమర్థించారు. కవ్వింపువల్ల శ్రీ ధారియా చిన్న ఆ విధంగా విమర్శించి వుండవచ్చునని అయన అన్నారు.

అయితే, ఇందిర, శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ కామరాజ్, మరికొంతమంది సభ్యులు విరసన తెలిపారు శ్రీ ధారియాను తాను ఎప్పుడూ రెచ్చగొట్టలేదనిశ్రీదేశాయ్‌చెప్పారు.

వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు చేయకుండా అవధానికి మాత్రమే తాను ప్రయత్నించానని శ్రీ దేశాయ్ చెప్పారు. తనకు కేటాయించిన వ్యవధిలో ప్రసంగాన్ని పూర్తి చేయవలసిందిగా తాను కోరినట్టు శ్రీ దేశాయి చెప్పారు.

పార్టీకి పటిష్ఠమైన నాయకత్వం గల మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లమంచి శ్రీ ధారియా, శ్రీ చంద్రశేఖర్‌లు రావడం ఆశ్చర్యకరమని శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది. అధిష్ఠాన వర్గం దయాదాక్షిణ్యాలవల్ల భారీరువుడు రాష్ట్ర సభ్యులైనవారని కూడా అయన అన్నారు.

శ్రీ చంద్రశేఖర్‌ను తిరిగి రాష్ట్రానికి పంపిస్తే అయన వ్యవహారం తాను చూడగలనని శ్రీ గుప్తా చెప్పారు.

లోగడకూడా అయనకు అధిష్ఠాన వర్గం టిక్కెట్టు ఇవ్వడం తనకు ఇష్టంలేదని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

వారి వారి నాయకులు పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నారని శ్రీ అల్వా అన్నారు.

పార్లమెంటులో శ్రీ దేశాయ్‌ని విమర్శించినందుకు తగు చర్య గైకొనవలసిందిగా ప్రదానని ఈ వరకే కోరడం జరిగిందని ఒక సభ్యుడు పేర్కొన్నారు.

క్రమశిక్షణ రాహిత్యంగా ప్రవర్తించిన వారిని శిక్షించకుండా విడిచి పుచ్చరాదని శ్రీ కామరాజ్, శ్రీ రామనుభగ్‌సింగ్, శ్రీ సి. బి. గుప్తా, శ్రీ వీరేంద్రపాటిల్ ప్రభృతులు కోరారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాత్రమే శ్రీ ధారియాను సమర్థించారు. కవ్వింపువల్ల శ్రీ ధారియా చిన్న ఆ విధంగా విమర్శించి వుండవచ్చునని అయన అన్నారు.

అయితే, ఇందిర, శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ కామరాజ్, మరికొంతమంది సభ్యులు విరసన తెలిపారు శ్రీ ధారియాను తాను ఎప్పుడూ రెచ్చగొట్టలేదనిశ్రీదేశాయ్‌చెప్పారు.

వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు చేయకుండా అవధానికి మాత్రమే తాను ప్రయత్నించానని శ్రీ దేశాయ్ చెప్పారు. తనకు కేటాయించిన వ్యవధిలో ప్రసంగాన్ని పూర్తి చేయవలసిందిగా తాను కోరినట్టు శ్రీ దేశాయి చెప్పారు.

పార్టీకి పటిష్ఠమైన నాయకత్వం గల మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లమంచి శ్రీ ధారియా, శ్రీ చంద్రశేఖర్‌లు రావడం ఆశ్చర్యకరమని శ్రీ ఎస్. కె. పాటిల్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది. అధిష్ఠాన వర్గం దయాదాక్షిణ్యాలవల్ల భారీరువుడు రాష్ట్ర సభ్యులైనవారని కూడా అయన అన్నారు.

శ్రీ చంద్రశేఖర్‌ను తిరిగి రాష్ట్రానికి పంపిస్తే అయన వ్యవహారం తాను చూడగలనని శ్రీ గుప్తా చెప్పారు.

లోగడకూడా అయనకు అధిష్ఠాన వర్గం టిక్కెట్టు ఇవ్వడం తనకు ఇష్టంలేదని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

ఎ. ఐ. సి. సి. సభ్యులకు శ్రీ కొండా లక్ష్మణ్ లేఖ

తెలంగాణా సమస్య పరిష్కారంలో ఎట్టిజాప్యం జరిగినా విపత్తుకు దారితీయగలదని హెచ్చరిక

నెక్కిరామ్‌నగర్, ఏప్రిల్ 27— తెలంగాణా సమస్యకు సంతృప్తికరమైన రాజకీయ పరిష్కారం కనుగొనడంలో ఏమాత్రం జాప్యం జరిగినా, అది అన్నివిధాలా సత్ఫలితాలనిస్తుందని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఎ. ఐ. సి. సి. ప్రతినిధులకు సర్క్యులేట్ చేసిన ఒకనోట్‌లో హెచ్చరించారు.

ఈ విషయంలో మరింత జాప్యం జరిగిన పక్షంలో విపత్తుకు దారితీయగలదని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారంకాని, ఉపరాష్ట్రం ఏర్పాటుగాని తెలంగాణా ప్రజలను సంతృప్తి పరచగలవని తాను భావించడం లేదని ఆయన ఆ నోట్‌లో పేర్కొన్నారు.

ఈ పరిణామాలలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఒక్కటే పరిష్కారంగా కానవస్తున్నదని ఆయన సూచించారు.

తెలంగాణా సమస్యను, ఇతర రాష్ట్రాలతో పోల్చడానికి వీలులేదని ఆయన వాదించారు.

ఆంధ్రప్రదేశ్ కొన్ని పరతులు పైన ఏర్పడినదని, తెలంగాణా ప్రాంతానికి కొన్ని రక్షణలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ఒప్పందం కూడా జరిగినదని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

కొన్ని విషయాలపై తరచు ప్రభుత్వానికి సూచనలు చేయడానికి ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని. అయితే ఈ విషయంలో సమ్మతిద్రోహం జరిగినదని ఆయన ఆరోపించారు.

పరస్పర విశ్వాసం లోపించినదని కూడా శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

కాంగ్రెసు పెండాల్‌లో తిరిగి భయోత్పాతం

నెక్కిరామ్‌కర్మనగర్, ఏప్రిల్ 27 — కొత్తగా వేసిన కాంగ్రెసు పందిరిలో నేటి ఉదయం అగ్నిప్రమాదం హెచ్చరిక కలుగచేసి, ఫైర్ ఇంజనులను పెండాల్ వెలుపలికి హుటాహుటిని రప్పించి నప్పుడు కొద్ది విమిషాలేవు భయానక పరిస్థితి నెలకొన్నది.

పందిరిలో మూకుడు మీదనుంచి వెయ్యి మంటలో ఎడి భగ్గున మండి పెద్దగా అగ్నిజ్వాలలు లేవడంతో ఫైర్ ఇంజన్‌లు వెంటనే అక్కడికి తరికాయి.

మహాసభ తొలిరోజున అగ్నిప్రమాదం జరిగి, అత్యంత దీక్షర్య పరిస్థితి ఏర్పడిన సంఘటనను కళ్ళారా చూచిన ప్రతినిధులు పెండాలలో వుండగా ఈ వార్తనిని మిక్కిలి భయభ్రాంతులై, వెలువలకి వెళ్ళిపోవడం ప్రారంభించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, ఇతర నాయకులు పెండాల్‌కు దాదాపుగా ఎక్కడో మంటలు లేచాయి, అందువల్ల భయపడవలసిన అవసరం లేదని చెప్పారు.

ఫైర్ ఇంజన్‌లు అనుకున్న చోటకు రాగానే ముందు జాగ్రత్త తర్వాగా కొన్ని చెట్లను నేలు విద్యుత్తు సరఫరాను ఆపివేశారు.

నాలుగైదు ఫైర్ ఇంజన్‌లు వంటకాల వద్దకు తరికినతర్వాత కొంది విమిషాలకే తిరిగి వెళ్ళిపోయాయి. అక్కడ లేచిన మంటలను వంట చేసేవారే వెంటనే ఆర్పివేశారు.

బర్ద్వాన్ వద్ద రైలు ప్రమాదం

నలుగురి మృతి: 18 మందికి గాయాలు

కలకత్తా, ఏప్రిల్ 27— బర్ద్వాన్ కు దాదాపు 18 కిలోమీటర్ల దూరంలో చిన్నర్తి ఒక షటిల్ రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పిన కారణంగా నలుగురు మృతి చెందారు. 18మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా వున్నది.

ఈ షటిల్ రైలు ప్రమాదం బర్ద్వాన్—కట్వా సెరోగేజ్ సెక్షన్‌లోగల ఛాకార్ బొబర్ పిగ్నల్‌కు సమీపంలో జరిగినట్టు తూర్పు రైల్వే పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

గాయపడిన నలుగురు వ్యక్తులను బర్ద్వాన్‌లోని విజయచంద్ ఆసుపత్రిలోను, పదికొండుమందిని భాతా సంస్థలోను చేర్చారని, ప్రథమ చికిత్స జరిపిన పదునారి ముగ్గురిని పంపించివేశారనికూడా ఆ ప్రకటన తెలియజేసింది.

తూర్పు రైల్వే జనరల్ మేనేజర్ తదితరులున్నారని కాదుకు ప్రమాదస్థలినిదర్శించడానికి వెళ్ళారు.

ఖరగ్‌పూర్ వద్ద గూడ్స్ బండి లూటీ

దుండగులపై రైల్వే రక్షణ దళం కాల్పులు: ఒకరి మృతి

కలకత్తా, ఏప్రిల్ 27— ఖరగ్‌పూర్ నుంచి బాలుగు కిలో మీటర్ల దూరంలో గల హిజ్లీ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి నిలిచి వున్న గూడ్సు రైలు మంచి నంచదార బస్తాలను దొంగిలిస్తున్న దుండగుల గుంపుపై రైల్వే రక్షణ దళం సిబ్బంది కాల్పులు జరపగా ఒకరు చనిపోయినట్టు నే దక్కడ రైల్వే వర్గాలు వెలియజేశాయి.

దుండగులు మారణాయుధాలతో తమను ఎదుర్కొనగా ఆత్మరక్షణార్థం రైల్వే రక్షణ దళం సిబ్బంది కాల్పులు జరిపినట్టు వారు తెలిపారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ దేశసమస్యలకు సైనిక పరిపాలన ఎప్పటికీ పరిష్కారం కాదోని పేర్కొన్నట్టు తిరువేంద్రం వార్త.

సమకాలీకయాలు

కాంపిల్ సెంటు బుద్ధులు

ఎన్ని దుద్దాలు ఎన్ని పివవాలు ఎన్ని తాకిడుల్ని తటుకుని నిలబడిందో ఈ కుటుంబ వ్యవస్థ? కాంపిల్ సెంటు బుద్ధిలాగ ఒక దేశం స్వయం స్వభావాదులను చక్కగా వ్యక్తం చేయగల సంకేతం "ఇలు-ఇల్లాలు, ఆవిడ సంసారం"

ఇక్కడ దంగా పుంటే దేశమంతా దుల్లగా వున్నట్లు లెక్క.

మరిక్కడ అరికాళ్ళ క్రింద మంటలు రేగితే దేశమంతా కాదు కాదు రాష్ట్రమంతా ఉన్నదివంలో చిక్కుపున్నట్లే లెక్క.

గుండుకొమ్ముల అనుమానం

వాకో గొప్ప సందేహము చిన్న అనుమానమూ వుంటి, రాజా రాణీలనే ముక్కలవుంటాయి కదా పేకద స్థరంలో మరలాంటన్నుడు చైనాలో కాని రిష్యాలో కాని లేక మరే ఇతర సోషలిస్టు దేశంలోకాని సేకాలు అడలాగా ఆకరా అని, ఇది గుండుకొమ్ముల అనుమానం—అదిలావదిలెద్దాం.

మంత్రిగారి పెళ్ళాం

రాజుగారి పెళ్ళాన్ని రాణి అంటాడు కదా మరి మంత్రిగారి పెళ్ళాన్ని ఏమంటాడు.మంత్రిణి అని అనలేడుకదా. ఇది అనుమానం సెంబరీయా.

రాష్ట్రమంటే ఉపద్రవం

ఇప్పుడు మనం దేశంఅన్నబోట వాళ్ళు అంటే హిందీ వాలాలు రాష్ట్రం అంటాడు కదా! రాష్ట్రానికి దేశం అనే అర్థంకాక ఉపద్రవం అనే దిక్కుమాలిన అర్థం కూడా వుంది (చూడండి కిట్టిబాత్కాకరం). ప్రతి రాష్ట్రానికి చిన్నదో పెద్దదో ఉపద్రవం వుంటూనే వుంటుందని పరిపెడుతుందావంటి చిన్న రాష్ట్రాలకి చిన్న ఉపద్రవాలూ, పెద రాష్ట్రాలకి పెద్ద ఉపద్రవాలు పైన్ వెల్పాలాగుంటాయా వుండవా? ఇది అనుమానం సెంబరీ త్రీ!

జీవవాక్యం

వంతపాట

మంత్రి మహాశయులు, శాసనసభ్యులు దిని మంచి తునికి దిగి వచ్చిన దేవతలు కాదు. ప్రజలు ఎన్నుకొనిన ప్రజా ప్రతినిధులు, వారు పుటకలోనే పదవుల నంటిపెట్టుకొని పుట్టలేదు

ఒకవైపున విద్యార్థుల మధ్య బహిష్కరణ, వేరొక వైపున వ్యాయవాదుల కోర్టుల బహిష్కరణ, మరొవైపున ప్రజానాయకుల హెచ్చరికలు. ఒక్కక్క విరాహారదీక్షలు, మరొక్కక్క నిరశన ప్రదర్శనలు. బందులు, హర్తాళ్లు జరుగుతుండగా. విద్యార్థులు, విద్యార్థినులు, పురుషులు, స్త్రీలు, వృద్ధులు అందరు అందోళనలో పాల్గొంటున్న తెలంగాణాలో ఏమి జరగడం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పాడుతూంటే మంత్రులు, శాసనసభ్యులు వంతపాడడం ఆశ్చ

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వ స్థాపన సూచనపట్ల ప్రాతికూల్యం

ఫరీదాబాద్ కాంగ్రెసు మహాసభలో శ్రీ నిజలింగప్ప అధ్యక్షోపన్యాసం

భావిని గురించి కాంగ్రెసు వాదులు నిరాశ చెందవలసిన అగత్యంలేదని హెచ్చరిక

నెహ్రూనగర్, ఏప్రిల్ 27— 72వ కాంగ్రెసు మహాసభకు శ్రీ నిజలింగప్ప అధ్యక్షోపన్యాసంలోని ముఖ్య భాగాలను మొదటి పేజీలోనే ప్రకటిస్తాము. ఆయన ప్రసంగం దాదాపు పూర్తి పాఠాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము. —ఎడిటర్

"క్రిందటి సంవత్సరం హైదరాబాద్‌లో మీకు ఉపన్యాసం చేసే భాగ్యం కలిగి ఇప్పటికి 15 మాసాలు గడిచింది. ఈమధ్య కాలంలో ఎన్నో పరిణామాలు సంభవించాయి అని మన పార్టీకి మాత్రమేకాక మొత్తం దేశానికి కూడా అందోళన కలిగిస్తాయి. ఈ పరిణామాల వల్ల నా భావాలను, ఆవేదనలను మీతో పాలుపంచుకొని, మీ నుంచి నిచేత పూర్వకమైన సహాయాన్ని కోరదలచాను. ఇది మాటలకు సమయం కాదు నిర్దిష్టమైన, నిర్దయాత్మకమైన చేతలు కావాలి."

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పరాజయాలు

"1967 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకు తొలిసారిగా చెప్పదగిన పరాజయాలు కలిగాయి. నిరుడు హరియానాలో మధ్యంతరం ఎన్నికలు జరిగాయి కాంగ్రెసుపార్టీ సంపూర్ణమైన మెజారిటీని సంపాదించి, ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. హరియానాలో కానవచ్చిన విజయావహమైన ధోరణి దాని తర్వాత మధ్యంతర ఎన్నికలు జరిగిన నాలు ఇతర రాష్ట్రాలలో కూడా కొనసాగగలదని మేము ఆశించాము. కాని అది వలించలేదు. క్రిందటి ఫిబ్రవరిలో జరిగిన మధ్యంతర ఎన్నికల ఫలితాలు కాంగ్రెసు సంస్థ ప్రతిష్ఠను ఇనుమడింపలేక పోయాయి. ఎన్నిక బెంగాల్‌లో వేర్వేరు కూటములతో కూడిన యునైటెడ్ ఫ్రంట్ పెద్ద మెజారిటీతో తిరిగి అధికారానికి వచ్చింది. ఎంతాయితే ఆకాలిపార్టీ, జనసంఘం మద్దతుతో మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పింది ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో కాంగ్రెసు పెద్ద పార్టీగా రూపొంది ప్రభుత్వాలను నిర్మించగలిగింది.

ఫ్రంట్ ప్రభుత్వాల వైఫల్యాలు

"ఆ రాష్ట్రాలలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఏర్పడి, సక్రమంగా పనిచేయలేకపోవడంవల్ల మధ్యంతరం ఎన్నికలు అవసరమైనాయి యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వాములుగా వున్న పేర్వేరు పార్టీల మధ్య స్పర్ధలు కలిగి అవి పతనం కావడం అనివార్యమైంది కాని. కాంగ్రెసు పార్టీ ఈ విషయాన్ని ప్రజలకు బట్టబయలు చేసి తన నిరసనను విరూపించుకొనకపోవడం పొరపాటు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల వైఫల్యాల పట్ల నిరాశావహులైన ప్రజలు తన్నక కాంగ్రెసు వైపు మొగ్గుగలన్న భావంలో పయనించినవైనందిగా రుజువైంది. మనము ఎన్నో విషయాలు యాంత్రికంగా జరిగి పోగలవని వూహించాము. ప్రజల మనస్సులను రంజింపజేసే వారి ఆదరాభిమానాలను పొందాలన్న ఆశ్యాన్ని మనము అలక్ష్యం చేశాము.

1972 జనరల్ ఎన్నికలలో ఏమి జరుగుతుంది ?

"1972 జనరల్ ఎన్నికలలో ఏమి జరగబోతున్నదనే విషయమై కాంగ్రెసు వాదులలో సంశయం ఉత్పన్నమవటం సహజమని గమనించాను. ఇప్పటి ధోరణి మారకపోతే దేశంలో పూర్తి గందరగోళం ఏర్పడుతుందని భావించవచ్చు. అది సహేతుకంకూడా కావచ్చు. కాని, కేంద్రంలో కాంగ్రెసుపార్టీ పూర్తిమెజారిటీ సంపాదించడంలో విఫలమై దాని స్థానాన్ని అక్రమించగల మరొకపార్టీ ఏదీ లేనప్పుడు ఇతర పార్టీలతో రాజకీయ సంబంధమైన పద్ధతులు చేసుకోవలసి రాగలదు దానితో రాజకీయస్థిరత్వానికి అరిచేతం కాక తప్పదు అట్టి పరిస్థితి నివారించడంలో కాంగ్రెసు పార్టీ బాధ్యత గురుతరమైనది.

స్వార్థపూరిత పక్షాల ప్రచారం

"కాంగ్రెసు దిగజారిపోతున్నదనే అభిప్రాయాన్ని స్వార్థపూరిత పక్షాలు వ్యాపింపచేస్తున్నాయి. మనలో వి కొందరు మిత్రులు కూడా అది మునుగుతున్న పడవ వంటిదని భావిస్తున్నారు. 1972 ఎన్నికల నిజమ కాంగ్రెసు అధికారంలోకి రాకపోవచ్చుననే ఊహతో ఇతర పార్టీలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం గురించి ఇప్పటినుంచి ఆలోచించాలని భావించే మిత్రులు కూడా వున్నారు. ఈ పోకడను నేను అంతగా హర్షించలేను. ఇలాంటి వారు కొద్దిమంది మాత్రమే వుండడం అదృష్టం, మిశ్రమ ప్రభుత్వాలు తప్పని సరి అయినప్పుడు వాటిని గురించి తగిన సమయంలో ఆలోచించవచ్చు.

"నిరాశ చెందవలసిన అవసరంలేదు"

"ఇతర పక్షాలలో ఏది మన దృక్పథాన్ని పోలినదాన్ని అనుసరిస్తున్నదో తెలుసుకొని, దానితో కాంగ్రెసు పోతు కుదుర్చుకొనడమే కిష్టమైన విషయం కాని. దేశ పరిస్థితి తీవ్రతరం కష్టంగా వున్నప్పటికీ దానివల్ల, నిరాశచెందవలసిన అవసరంలేదు. పట్టు బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలలో కాంగ్రెసు గణనీయమైన సంఖ్యలో స్థానాలను గెలుచుకొనలేకపోయినప్పటికీ. ఉత్తరం రాష్ట్రాలలను అది ఎక్కువ ఓట్లను సంపాదించగలిగింది.

"దీన్నిబట్టి కాంగ్రెసు పార్టీ ఇప్పటికీ ప్రజామోదాన్ని పొందగల్గుతున్నదని మనము నిర్ణయం చేసుకొనవచ్చు. ప్రజా స్వామ్యంలో సమ్మతంగల ఇతర పక్షాలు ఏమాత్రం బలపడలేకపోతుండగా కాంగ్రెసు తన బలాన్ని కాపాడుకోవడం మాత్రమే కాక, దాన్ని మరింతగా పెంచుకొనగలిగింది కాంగ్రెసు కార్యకర్తలు ప్రజల మధ్యవుండి అవిరళ కృషి చేయడమే ఇందుకు కారణం. మన కార్యకర్తలు మనకు గర్వకారకులు.

ఫ్యాషన్‌గా మారిన కాంగ్రెసు వ్యతిరేకత

"దేశంలో ఏది ఎక్కడ వ్యవస్థగాలేక పోయింది. దానికి బాధ్యత కాంగ్రెసుదేనని చెప్పి, దీనికి మాటికి దాన్ని అపఖ్యాతిపాలు చేయడానికి ప్రయత్నించడం ఒక ఫ్యాషన్ గా మారడం విచారకరమైన విషయం. ఇటీవల కాంగ్రెసు నాయకులను, ముఖ్యంగా అధికారంలో వున్న వారిని నిందించడం కూడా ఫ్యాషన్ అయింది. ఇట్టి అటలో కొందరు కాంగ్రెసు వాదులు సయితం విమర్శులు కావడం శోచనీయం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రాలలను, కేంద్రంలను కాంగ్రెసు అధికారాన్ని చేపట్టినప్పుడు దాని సంప్రదాయాల వలన, కార్యక్రమాల వల్ల సమ్మతం లేని ఒక తరగతి ప్రజల సంస్థలో చేరారని నేను చెప్పక తప్పదు. వారు కాంగ్రెసును విమర్శించడం ద్వారా, దాని నాయకులను నిందించడం ద్వారా పీడులు కావాలని అభిలషిస్తున్నారు. వారిలో కొందరికి గ్రెసుకు సేవచేసి, దాన్ని పటిష్టం చేయడం కన్నా తమ గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని పెంచుకొనడం ముఖ్యం. వీరే కాంగ్రెసు దుర్బలం కావడానికి కారణభూతులౌతున్నారు. కాంగ్రెసు తన లక్ష్యాలను తీర దిశాలిచ్చింది. దాని మౌలికతకు చేరలకు లంపేశమైనా పొత్తు లేదన్న భావాన్ని ప్రజలలో కలిగిస్తున్నారు. కాంగ్రెసులోనే వున్న ఈ కొద్దిమంది. వెలుపల వున్న ఇతర పక్షాలు కాంగ్రెసు సంస్థలను, దాని నాయకులలను ఏదో పెద్దలోపం వున్నదనే భావాన్ని ప్రజలలో సృష్టిస్తున్నారు. కాంగ్రెసు సంస్థ ఈనాటికీ కూడా విభిన్న దృక్పథాలు, సిద్ధాంతాలుగల వారందరికీ అలయమే. జాతీయ పదప్పగా కొనసాగడంవల్ల కూడా అది చిక్కులను ఎదుర్కొంటున్నది. ఉత్తమమైన కార్యక్రమాలు ఆమోదించినప్పటికీ వాటిని, చిత్తశుద్ధి పూర్వకంగా ఆచరించలేకపోతున్నాము కాంగ్రెసులో ఒకవైపున ప్రచారాలను, వాగ్దానాలను, మరొకవైపున నిజమైన చేతలకు మధ్య పెద్ద అగాధం వున్నదనే దాని గురించి వస్తున్న విమర్శలలో ముఖ్యమైంది.

ప్రజలలో కాంగ్రెసు సాధించిన విజయాల ప్రచారం

"కడచిన 23 సంవత్సరాలలో కాంగ్రెసు చేసిన కృషిని ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయడం శక్తిగలిగిన కాంగ్రెసు కార్యకర్తల పరమధర్మం. ఇండియా ఆర్థిక రంగంలో సాధించిన మహాతర పురోభివృద్ధిని గమనిస్తే ఎర్రైనా ఆశ్చర్యపడకుండా కాపోరు.

"పరిస్థితి ఇలా వున్నప్పుడు కాంగ్రెసు సంస్థలో ఎలాగని, వెలుపలగాని దార్యకారహితమైన విమర్శనానికి మనమువీలాలు అవకాశ నివ్వరాదు పార్టీలో క్రమశిక్షణ ఎంతగానో అడుగంటి పోయింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూనాయకత్వాన పెక్కు సంవత్సరాలక్రితం ఆమోదించిన క్రమశిక్షణ తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ ఇటీవలనే పునరుద్ఘాటించింది. కాంగ్రెసువాదులు పార్టీ నాయకులపై బహిరంగంగాను, పార్లమెంట్‌లోను నిందారోపణలు చేసిన సంఘటనలు వున్నాయి. అవి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయగలవనడానికి సందేహంలేదు. వీటి నాలవట చేసే విమర్శలు ఎవరికైనా సులభగ్రాహ్యాలే. కాని. వ్యక్తిగతదూషణలో విమర్శిస్తే మన నాయకుల చిత్తశుద్ధిని, నడవడిని శంకించడం సమంజసం కాదు. అయితే, పెద్దచిన్న తారతమ్యం లేకుండా కాంగ్రెసు వాదులో ఎవరి మీదనైనా నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తేవాటి విషయాలను తెలుసుకొనడానికి సంబంధిత వ్యక్తులు ప్రయత్నాలు చేయాలని నేను అభిప్రాయపడుతున్నాను.

దేశ పరిస్థితి నిరాశా జనకం

"ప్రస్తుత దేశపరిస్థితిని ఎవరైనా సింహావలోకనం చేస్తే అది. సంతృప్తి భావాలకు దూరంగా కాకపోయి. కేరళ, బెంగాల్‌లో ఎలాగో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఏర్పరచ గలిగిన వాన్—డెమొ కాటిక్ పార్టీలు పరిపాలన నడుపుతున్న రాష్ట్రాలలో సంభవిస్తున్న పరిణామాలు అవగాహన చేసికొంటే అట్టి ప్రభుత్వాలు అదుపు ఆజ్ఞలు లేకుండా పనిచేసినప్పుడు దేశం ఏమౌతుందో మనం వూహించుకోగలము. శాంతి భద్రతల పరిస్థితి దిగజారిపోయింది. ఆ రాష్ట్రాలలో ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు భద్రతలేనన్న భావం విశేషంగా కానవస్తున్నది. పిస్కారణలగా, ఎట్టి కవ్వింపు లేకుండానే దౌర్జన్యకాండ ప్రజ్వరిల్లుతుంది. రాజ్యాంగాన్ని వుపయోగించడం ద్వారా అశాంతిని రేకెత్తించడం వాన్ డెమొక్రాటిక్ పార్టీల అభిమతంగావున్నట్టు కనిపిస్తున్నది. ఈపార్టీలు పనిచేస్తున్నతీరు వ్రతిజ్ఞాన్యామ్యానికి తీవ్రమైనమచ్చు బెంగాల్‌లో ఇటీవల శ్రీపదట అశాంతి దారాలు సాగించిన సంఘటన జరిగింది. గూండాలు విచ్చలవిడిగా మానరంగాలు, దోపిడీలు చేశారు. సత్యలైటు అట్టి హింసాకాండ ద్వారానే ప్రగతి సిద్ధిస్తుందని దోడిస్తున్నారు.

వెర్రితలలు వేసిన ప్రాంతీయ దురభిమానం

"ఇదే సమయంలో వెర్రితలలు వేసిన ప్రాంతీయ దురభిమానం మరొకఅరిష్టంగా తయారైంది బొంబాయిలో ఇటీవల శివసేన సాగించిన దౌర్జన్యకాండను విని మనము తీవ్ర ఆవేదన చెందిపుంటాము.

ప్రాంతీయతత్వం తిరిగి తలయెత్తుతున్నది. బొంబాయిలో శివసేన అకృత్యాలకు మనం చాలా బాధపడ్డాము.

తెలంగాణా ఆందోళన

తెలంగాణాలో కూడా ఆందోళన జరుగుతున్నది. ప్రజలమధ్య ఇతోధిక సామైక్య సామరస్యాల సాధనకు భాషా ప్రయుక్త రాష్ట్రాలు విర్మాణంచడ్డాయి. కాని, భావనట్టిమైన అనుబంధం కాకాలదని తెలిపోయింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు జాతీయసమైక్యానికి దారితీయవని, అందుకు విరుద్ధమైన శక్తులకే అని దోహదం చేస్తాయని ఇటీవల నేను తరచుగా భావిస్తున్నాను. అందువల్ల దేశాన్ని ఆర్థికప్రయోజనాలప్రాతిపదికగా పునర్నిర్మాణంచేయడం అవసరమని కూడా అనుకుంటున్నాను.

తెలంగాణా ప్రజలకు న్యాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలను తలపెట్టింది. తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం కోరడంలేగా ప్రమాణాన్ని గుర్తించవలసిందిగా తెలంగాణాలోని కాంగ్రెసు వాదులకు, ఇతరులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా అలాంటి కోర్కెలే బయలుదేరే. దేశ సమైక్యం భగ్నంకాగలదు. ఆంధ్రప్రదేశ్ సమైక్యాన్ని పరిశీలించడానికి అనువుగా తెలంగాణాప్రజలలో విశ్వాసం పునరుద్ధరణకు మనం చర్యలు తీసుకోవాలి. ఆంధ్రవదేశ్‌లో కాంగ్రెసు దుర్బలమైతే ప్రజాస్వామిక వ్యతిరేక శక్తులు బలపడుతాయి. కాంగ్రెసు ప్రయోజనాలనే అన్నింటికంటె అధికంగా కాంగ్రెసువాదులు పరిగణించాలి, పార్టీ శ్రేయస్సుకంటె వ్యక్తిగత ప్రయోజనాలు అధికం కాదు.

గత సంవత్సరంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో మతకలహాలు జరిగాయి, మైనారిటీలలో విశ్వాస పునరుద్ధరణకు శ్రీనగర్‌లో సమావేశమైన జాతీయ సమైక్యమండలి అనేక సిఫారసులు చేసింది. ముఖ్యంగా పెద్దపెద్ద నగరాలలో మత ప్రయుక్త, భాషాప్రయుక్త అల్పసంఖ్యాక వర్గాలలో విశ్వాసాన్ని కల్పించడానికి పనికి నూడవ చేయదలచుకున్నాను. ఆయా నగరాలలోని పోలీసు దళాలు జనాభాలోని వివిధ వర్గాలకు ప్రతినిధులుగా వుండాలి. అత్యవసర పరిస్థితిలో మైనారిటీలు తాము విస్పష్టంగా వున్నట్టు భావించకుండా ఈ చర్యలు తోడ్పడగలవు.

అయితే ఈసందర్భంలో కొన్ని ప్రోత్సాహకరమైన సూచనలు సయితం కానవస్తున్నాయి. అస్సాంలోని కొండజిల్లాలకు ఇతోధిక స్వపరిపాలన ఇవ్వడానికి పార్లమెంటు నిర్ణయించడంతో ఆ కొండజిల్లాలు రాష్ట్రంగా ఆవిర్భవించగలిగాయి. వైదీయులతో చేతులు కలిపిన నాగ అతివాదులను వేరు చేయడం, వారిని నిర్వీర్యంచేయడం జరిగింది. భారత రాజ్యాంగానికి లోబడి నాగ సమస్య పరిష్కారం జరగాలన్న ప్రతిపాదనకు అజ్ఞాత నాగ జాతీయులలోని మితవాదులు సుముఖంగా వున్నట్టు వార్తలు వస్తున్నాయి. నాగప్రజలు కాంతి, సుస్థిర ప్రభుత్వాలను కోరుతున్నట్టు ఇటీవల నాగభూమికి వెళ్ళినప్పుడు నేను తెలుసుకున్నాను.

కేంద్రం, రాష్ట్రాల సంబంధాలు

ఇటీవల కేంద్రం, రాష్ట్రాల సంబంధాల సమస్య దేశంలోని అందరిదృష్టిని ఆకర్షించింది. బెంగాల్, కేరళలలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఈ సమస్యకు విశేష ప్రాధాన్యమిచ్చాయి. ఒరిస్సా, మద్రాసు, పంజాబ్‌లలో కూడా కాంగ్రెసేతర ప్రభుత్వాలు వున్నాయి, యు. పి; బీహార్, మధ్యప్రదేశ్‌లలో కూడ కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడేశాయి. తమతమ రాష్ట్రాలలోని ప్రజల సంక్షేమంపట్ల ఈ ప్రభుత్వాలకు ఆసక్తి లేదా? కేంద్రం రాష్ట్రాల సంబంధాలను గురించి ఈ రాష్ట్రాలు ఎప్పుడూ ప్రస్తావించలేదేమి ?

వాస్తవమేమంటే, కేంద్రం తమపట్ల విదక్షిణ చూపుతున్నదన్న భావాన్ని తమ రాష్ట్రాలలోని ప్రజలలో కల్పించాలని కేరళ బెంగాల్‌లోని ఫ్రంట్ ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలనుంచి వారి దృష్టిని మరల్చడమే ఈ ఫ్రంట్ ప్రభుత్వాలు వుద్దేశమనడం సున్నత్వం.

రాజ్యాంగం నిషేధించే పనులను చేయాలని ఈ ఫ్రంట్ ప్రభుత్వాలు ఉద్దేశమా? ఈ ఫ్రంట్ ప్రభుత్వాలకు తమ తమ రాష్ట్ర అసెంబ్లీలలో తగినంత మెజారిటీ వుంది. తాము ఎన్నికలలో చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి ఈ ప్రభుత్వాలు కానలు చేయదలచుకుంటే ఆపేవారు లేరు. అలా సూటిగా అని ఎందుకు వ్యవహరించకూడదు? మరి తాము తీవ్ర విధానాలను అవలంబిస్తే అందువల్ల ఫ్రంట్ ప్రభుత్వాలలో చీలికలు రాగలవని అని భయపడుతున్నాయా? అందువల్ల అని రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు. అసలులో వున్న చట్టాలనువుల్లంఘించడానికి (ప్రయత్నిస్తున్నాయి. ఈ రకమైన చర్య వ్యతిరేక ధర్మంలకు ఉద్యమించే సాహసిక విధానాలవల్లనే వాటికి కేంద్రంతో సంఘర్షణం తప్పదంలేదు, దేశసమైక్యాన్ని కాపాడవలసిన తన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం విడనాడలేదు, విదేశ ప్రయోజనాలకు అనుగుణమైన విధ్వంసక ధర్మాలను సహించడం జరగదు.

కాంగ్రెసు ప్రభుత్వాలైనా, కాంగ్రెసేతర ప్రభుత్వాలైనా కేంద్రం నుంచి సాధ్యమైనంత హెచ్చు సహాయం పంపాదించడంలో అసక్తి కలిగి వున్నాయి. ఈ సమస్యను ఉద్రేక రహితంగా చర్చించి సంతృప్తికరమైన ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే, దేశరక్షణకు కేంద్రంపై గల బాధ్యతను, దేశంలోని వివిధ రాగాలను సమూహంగా అభివృద్ధి చేయడంలో దాటకిగల బాధ్యతలను ఈ సందర్భంలో గుర్తించాలి, అందుకు కూర్చుని చర్చిస్తే, పరిష్కారంకాని సమస్యఅంటూ వుండదు, అయితే, ఒక విషయం మాత్రం సుస్పష్టం. కేంద్రం పటిష్టంగా వుండాలి. ఏ పరిస్థితిలోను అది దుర్బలం కాకూడదు. అయితే, అలాకావడమంటే దేశం విచ్ఛిన్నం కావడమేనన్నమాట.

దశసూత్ర కార్యక్రమం

రెండు సంవత్సరాల క్రితం ఎ ఐ సి సి, ఆమోదించిన దశసూత్ర ప్రణాళిక అమలును గురించి నివేదిక సమర్పించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కోరింది. ఈ సందర్భంలో భూసంస్కరణలను గురించి మీ దృష్టికి తేదలదాము. గ్రామీణ ప్రజల కొడ్డాలు కాంగ్రెసుకు ఎప్పుడూ వుంటూ వచ్చింది.

అయితే, ఈకోర్కెలు ఇప్పుడు లోగడ వలెనే వున్నదని భావించలేము. భూకమతాల గరిష్ఠ పరిమితి, కౌలు సంస్కరణల విషయంలో పట్టాలను కాంగ్రెసు ప్రభుత్వాలు సమర్థంగా అమలు పరచలేదని మనం అంగీకరించక తప్పదు. అందు వల్ల కాంగ్రెసు అత్యుదయకమైన ఏ సంస్కరణలను అమలు జరపలేదన్న అభిప్రాయం ప్రజలకు కలిగింది.

కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలో ఈ పట్టాలను అమలు పరచడానికి సత్వరచర్యలు తీసుకోవాలి."

భారతదేశంలో ఈనాడు కూడా వ్యవసాయం ప్రధానపరిశ్రమ అని, దాన్ని అభివృద్ధి చేయకపోతే దేశాభివృద్ధి సాధన సాధ్యంకాదని శ్రీ నిజలింగప్ప అన్నారు. మనం ఒక ప్రక్క ఆహారధాన్యాలు, ముడి పదార్థాల విషయంలో స్వయం పోషకత్వం అవసరమని అంటాము, కాని వీటిపాదుల కొరతనం వల్ల తగినంతగా దృష్టి కేంద్రీకరించడంలేదని అయన అన్నారు. వ్యవసాయానికి మైనర్ ఇరిగేషన్ పథకాలు, గొట్టపు బావులు, లిఫ్ట్ ఇరిగేషన్ ముఖ్యమైనవని అలాగేనదీ జలాలను మేజర్ ఇరిగేషన్ పథకాల ద్వారా వుపయోగించుకోవడం అవసరమని అయన చెప్పారు.

రాష్ట్రాలు వాటికని ఈ ఇరిగేషన్ పథకాలను అమలుపరచ తాలని, వ్యవసాయదార్ల నుంచి విరాళాలను వేకరించడం ద్వారాను, కేంద్రం, రాష్ట్రాల సహాయంతోను ఈ ఇరిగేషన్ పథకాలను అయిదు నుంచి ఏడు సంవత్సరాల లోపల పూర్తి చేయవచ్చునని అయన అన్నారు. మెట్ట ప్రాంతాలలో కూడా ఉత్పత్తి ఏ విధంగా పెరుగుతుందో పరిశోధనలు జరగాలని అయన సూచించాడు.

వ్యవసాయోత్పత్తులు పెరిగితే, వ్యవసాయం ప్రాతిపదికగాగల పరిశ్రమలు వర్ధిల్లగలవని, ఇందువల్ల ప్రజలకు ఉద్యోగాలు హెచ్చుగా లభించగలవని, గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక ప్రమాణాలు పెరగగలవని అయన సూచించాడు.

కాయదార్యాలు, వాణిజ్య పంటల విషయంలో కృత్రిమమేలిరకం విత్తనాలను కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విపులంగ కలిపెట్టడం సంతోషమని అయన చెప్పారు.

ప్రతి రాష్ట్రానికి ఒక ఎరువుల ఫ్యాక్టరీ

ప్రతి రాష్ట్రంలోను కనీసం ఒక ఎరువుల ఫ్యాక్టరీ వుండాలని అయన సూచించారు. వ్యవసాయరంగంలో జరుగుతున్న అభివృద్ధి, ఉత్పత్తుల పరిశోధన సమాజంలోని అన్ని వర్గాల వారు అనుభవిస్తున్నారా లేదా? అన్నది కూడా మనం చూడాలని అయన అన్నారు. వ్యవసాయోత్పత్తులు పెరిగినా, దిగుబడి చాలామంది అధికమైనా, దానివల్ల కొద్దిమంది మాత్రమే అంటే పెద్ద పెద్ద భూస్వాములు వుండి, ఎలుకుబడివుంటే, ఆర్థిక సహాయంఇతర సహాయాలు పొందడం ఎలాగో తెలిసినవారికే (ప్రయోజనం కలిగిందని అయన అన్నారు. విద్యా గంధంలేని, చిన్న చిన్న కమతాలుగల అత్యధిక సంఖ్యాకులైన రైతులు ఇప్పటికీ దారిద్ర్యంతోనే వున్నారని అయన చెప్పారు. ఈ చిన్న రైతులకు నీటిపారుదల సౌకర్యాలు, ఋణాలు లభించే ట్టు చూడాలని అయన సూచించారు. వీటిని సహకార సంఘాల ద్వారా పొందించవచ్చునని అయన చెప్పారు. చిన్న రైతులకు సహాయం చేయాలంటే సహకార సంఘాల ద్వారానే లభించగలదని కాంగ్రెసు ఆద్యక్షులు అన్నారు. వ్యవసాయోత్పత్తులు పెరగాలంటే సహకార, సమూహ పరిశ్రమలు తప్పనిసరి అయిన పనులే సహకార సంఘాలు చేయగలవని అయన చెప్పారు.

ప్రస్తుత పరిపాలనా యంత్రాంగం సమాజ రాజ్యస్థాపనకు పనికిరాదని అయన విమర్శించారు.

ఇప్పటి పరిపాలనా యంత్రాంగాలో కొంతవరకు సమర్థత వున్నప్పటికీ ఉద్యోగులను తీసుకొనడంలో వారిని కంట్రోలు చేయడం. వారిలో క్రమశిక్షణ మొదలైన సమస్యలను మనం పూర్తిగా పునఃపరిశీలించవలసి వుంటుందని అయన హెచ్చరించాడు.

ప్రభుత్వోద్యోగుల హక్కులకు సంబంధించి రాజ్యాంగంలో వున్న నిబంధనలను, 311వ సూత్రంతో సహా సవరించాలని అయన సూచించారు. అవిపితికి పాల్పడ్డ ఉద్యోగులను, అసమర్థులైన ఉద్యోగులను బర్తరఫ్ చేయాలని ఈసందర్భంలో రాజ్యాంగంలోని నిబంధనలలో నిమిత్తం వుండరాదని, వాటి వల్ల అలస్యం జరుగుతుందని అయన విపరించాడు. ఉద్యోగం వచ్చినప్పటినుంచి నీవి యారిటీ అనే పదానికి అర్థంలేదని, దానివల్ల దాలాకాలంగా ఉద్యోగం చేస్తున్నంత మాత్రాన అసమర్థులైనవారు కూడా సమర్థులైనవారిని ముందుకు రాకుండా చేస్తున్నారని అయన వివరించాడు ఉద్యోగులను నియమించిన తరువాత కొంతకాలంయాచి, వారు అసమర్థులనితో ఏ పనిచేయాలని. ఈ సమస్యను తీవ్రంగా పరిశీలించాలని అయన సూచించారు.

జపాన్‌లో గత ఏడు సంవత్సరాలుగా సమ్మెలు లేవని. తాను అక్కడికివెళ్ళినప్పుడు తెలుసుకున్నానని. సమ్మెలవల్ల ఉత్పత్తి దెబ్బతీటుందన్న విషయాన్ని అక్కడి కార్మికులు గుర్తించారని జపాన్‌లోని కార్మిక విధానాలను మన కార్మిక నాయకులు కూడా అవలంబించాలని అయన పేర్కొన్నారు.

శ్రీ నిజలింగప్ప ఇంకా ఇలా అన్నారు.

"ఇండియాలో భారీ ఎత్తున ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపినప్పటికి సామాన్య మానవుని జీవితంలో చెప్పుకోదగిన అభివృద్ధి ఎందుకు కలగలేదని ప్రశ్న దాని మంది అడుగుతూ వుంటారు. ఇందుకు కారణాలను తమిగొనడం మన అభివృద్ధి కంటె వేగంగా ముందుకు పోతున్న మన జన సంఖ్య ఇందుకు అవరోధంగా వున్నది. జనాభా పెరుగుదలను అరికట్టక పోతే మన అభివృద్ధి కనిపించదు, అన్ని పార్టీల నాయకులు దాన్ని జాతీయ సమస్యగా పరిగణించి, కుటుంబ నియంత్రణ ఆయా ప్రజలలో ప్రచారం చేయాలి.

విదేశాంగ విధానం

"స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మన విదేశాంగ విధానానికి సంబంధించి సూత్రాలు ప్రాతిపదికలు. ప్రపంచంలో నిజమైన దేశాంతో మైత్రి, సత్సంబంధాలను కొనసాగించడానికి ఒక ప్రక్క ప్రయత్నం చేస్తూనే మరొక పంక మన అభివృద్ధికి విదేశాల సహాయంపై ఆధారపడాల్సి తగ్గించాలి.

ఇతర దేశాలతో విభేదాలను శాంతియుతముగా పరిష్కరించుకోవాలి. ఏ దేశమైనా మనపై దురాక్రమణ చేస్తే దాన్ని మనం ఎదుర్కొంటాము. మనం కాంక్షిస్తే కాంక్షిస్తున్నాము. అందుకొనగోరే వారికి మన స్నేహహస్తం ఎప్పుడూ చాపే వుంటుంది.

అస్పృశ్యత

అస్పృశ్యతా నివారణ. గ్రామీణప్రాంతాలలో మంచినీటి సౌకర్యాలు మొదలైన వాటి విషయంలో ప్రభుత్వంతో సమిత్తం లేకుండానే ప్రజలు పని చేయాలని అయన సూచించారు.

కాంగ్రెసు పునర్నిర్మాణానికి సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెసు వరిశీలించాలని అయన అన్నారు. సంస్థను ఎదుర్కొంటున్న కొత్త పనాళ్లకు తగినట్టుగా కాంగ్రెసును మార్చాలని. అయితే దాని మౌలిక స్వరూపం అలాగే వుండాలని అయన అన్నారు.

పట్టుదలలోని చైతన్యం, ఆదర్శవాదాల వల్లనే కాంగ్రెసుకు అని నిర్ధిష్టంగలవని అయన చెప్పారు. కాంగ్రెసు వాదులలో సచ్ఛీలం అవసరమని, ప్రజల సమస్యలను వారు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అయన చెప్పారు.

"నవ సమాజంవైపుగా మనం పాగిస్తున్న పురోగతిని మనం ఎదుర్కొంటున్న సమస్యలను నూతన దృక్పథంతో కాంగ్రెస్ వాదులు పరిశీలించగలరని ఆశిస్తున్నాను, అని అయన అన్నారు.

అయన ఇంకా ఇలా అన్నారు.

"మనం జాతీయాభివృద్ధి కార్యక్రమాలపాలో యువకులను తగినంతగా ఆకర్షించలేదని నేను భావిస్తున్నాను. మనం యువజనులను విశ్వసించాలి వీరు ఇతోధికంగా ప్రభుత్వంలోను, పార్టీ కార్యక్రమాలపాలోను పాల్గొనే అవకాశాలు కల్పించాలి. కొన్ని కాంగ్రెసు రాష్ట్రాలలో 40 సంవత్సరాల ప్రాయంలో వున్న యువ నాయకులు ముఖ్యమంత్రులుగా వున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. వీరు ప్రశంసనీయంగా వ్యవహరిస్తున్నారు వీరిని ప్రోత్సహించాలి. యువజనులకు, యువతులకు, మన సంస్కృతిసంపదలు తెలిసే వుంచుదాము.

[illegible] పార్టీని సంక్షోభ పరిస్థితి ఎదుర్కొంటున్నది. కాంగ్రెసు వాదులు తమ విభేదాలు విస్మరించి, సమైక్యంగా వ్యవహరించవలసిన సమయం అనన్యమైనది. ముఖ్యత్వాలను, స్వల్పమైన తగాయదాలకు తావు లేదని అందరు తెలుసుకోవాలి. గాంధీజీ శతజయంత్యుత్సవాలు జరుగుతున్న ఈసంవత్సరంలో ఎలాసేవకు మనం పునరంకితమౌదాము. దేశ శ్రేయస్సు అన్నింటికి అతీతమైనదిది. వ్యక్తిగత ప్రయోజనాలకంటె పార్టీ ప్రయోజనాలకంటె అదిమన్యమైనదని గుర్తించెడముగాక!

జైహింద్!"

రాష్ట్రాల పునర్నిర్మాణ ప్రతిపాదన విరమణ

భారతీయ జనసంఘం మహాసభ తీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 27— దేశ అంతరంగిక పరిస్థితిగురించి భారతీయజన సంఘ ప్రతినిధుల సమావేశంలో జరిగిన చర్చ అనంతరం, రెండవ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం నివేదికయొక్క వరిశీలనా చేసిన అధికార పరిణతో ఒక తీర్మానాన్ని నేడ

"బ్యాంకుల జాతీయకరణ సమస్య రెండేళ్లవరకు ఉత్పన్నం కాబోదు"

—ఉపప్రధాని శ్రీ మురార్జీ స్పష్టీకరణ

నెల్లూరు, ఏప్రిల్ 27—

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీ వచ్చే రెండేళ్ళలో విఫలమైనప్పుడు మాత్రమే, బ్యాంకుల జాతీయకరణ సమస్య ఉత్పన్నం కాగలదని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణాయకసంఘం సమావేశంలో తెలియజేశారు.

ఆర్థిక కార్యక్రమాల ఉపసంఘం సమావేశంలో పట్టులు పెట్టబడ్డిన అభిప్రాయాలను కమిటీ నిర్ణాయక సంఘానికి సమర్పిస్తూ ఈ విషయాన్ని శ్రీ మురార్జీ చెప్పారు.

బ్యాంకులపై ప్రభుత్వం అజమాయిషీ కార్యక్రమం తీసుకెళ్ళులను రెండేళ్ళపాటు గమనించాలని బొంబాయి ఎ.ఐ.సి.సి. సమావేశంలోనే అంగీకరించడం జరిగిందని ఈ సందర్భంగా శ్రీ మురార్జీ వివరించారు. బ్యాంకులపై ప్రభుత్వం అజమాయిషీ చర్య విఫలమైనట్లుగా ఆరోపణలు వస్తూ అభిప్రాయపడుతున్నవారిని (యంగ్‌టర్క్‌లు) ఆయన ప్రశ్నించగా సమర్థిస్తూ ప్రభుత్వ అజమాయిషీ చర్య విఫలమవడం కాగలదని తాను అలా భావనతో వున్నట్లు శ్రీ మురార్జీ చెప్పారు.

దళసూత్ర ప్రణాళికను ప్రభుత్వం అమలుపరచలేదన్న ఆరోపణకు బాగా ఉన్న ప్రధాని సరైన సమాధానమిచ్చారు. ఆహార ధాన్యాలలో ప్రభుత్వం వాణిజ్యం పట్టణ ప్రాంతాల అవసరాలపై పరిమితి, ముప్పుగు అంశాల విషయంలో వారించిన ప్రగతిని శ్రీ మురార్జీ వివరించారు.

ప్రాంతీయ అసమానతల తొలగింపుకు కృషి

ప్రాంతీయ అసమానతల తొలగింపుకు సత్వర చర్యలు గైకొనే విషయాన్ని పరిశీలించగలనని శ్రీ మురార్జీ సభ్యులకు హామీ ఇచ్చారు. నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, కాటీ, గ్రామీణ పరిశ్రమలకు ఇరువైపులా కలుగు కేటాయించే విషయాన్ని కూడా పరిశీలించగలనని ఆయన హామీనిచ్చారు. అయితే వీటివల్ల ఇతర వనరులకు దెబ్బతినగలవని ఆయన హెచ్చరించారు.

పార్లమెంటు, అసెంబ్లీలలో హరిజనులకు రిజర్వేషన్

మరొక పదేళ్ళపాటు పొడిగిస్తూ నిర్ణయించినట్లు ప్రధాని వెల్లడి

అంటరానితనం నిర్మూలనకు కాంగ్రెసు కార్యకర్తలు కృషిచేయాలని ఉద్బోధ

నెల్లూరు, ఏప్రిల్ 26—

పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభలలో హరిజనులకు సీట్ల రిజర్వేషన్‌ను మరొక పదేళ్ళపాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని ఇందిరా గాంధి నేడు వెల్లడించారు.

అంటరానితనం నిర్మూలనకు కాంగ్రెసు కార్యకర్తలు కృషి చేయాలని ఆమె అభ్యర్థించారు.

శాసనసభలలో హరిజనులకు రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై ప్రధాని ప్రసంగిస్తూ "సశాస్త్రీయ" అంటరానితనంపై దాడి సాగిస్తున్నట్లు చెబుతున్నారని అన్నారు. అయితే ఈ విషయాన్ని [illegible] అని అన్నారు. శాస్త్రీయ అనుమతితో "కర్మాన్ని" మార్చవలసి వుంటుందని ఆమె అన్నారు.

అంటరానితనాన్ని సమర్థిస్తూ ప్రకటనలు రావడం, అంటరానితనాన్ని ఆచరణలో అనుసరించడం వంటి సంఘటనల దృష్ట్యా హరిజనులకు రిజర్వేషన్‌ను పొడిగించవలసిన అవసరత ఏర్పడిందని ఆమె అన్నారు.

గ్రామాలలో పంచాయతీల సమావేశం జరిగినప్పుడు హరిజనులను వెలుపల కూర్చోపలేదిగా అడిగేస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు.

ఇండియా జనాభా హరిజనులు, షెడ్యూల్డ్ కులాలవారు హెచ్చుభాగంవున్నారని ఆమె అన్నారు.

సమాజంలో అట్టడుగునున్న వర్గాలు, దోపిడికి గురౌతున్నవారు కూడా అని ఆమె అన్నారు.

అందుచేత సమాజంలో గౌరవస్థానం వారికి లభించేందుకు కృషి చేయడం ప్రభుత్వం కర్తవ్యమని ప్రధాని అన్నారు.

ఇది గాంధీ శతజయంతి సంవత్సరమని. హరిజనుల సంక్షేమం మహాత్ముని జీవిత లక్ష్యమని ఆమె అన్నారు.

ఎంతో ఆశించిన తదుపరి రాజ్యాంగంలో రిజర్వేషన్‌లు వుండాలని ఆమె అన్నారు.

రవుల నిర్ణయం

వరంగల్లులో జరిగిన కవి సమ్మేళనంలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపర్చాలికి కవులందరూ నిర్ణయించారు.

ఎత్తుకి తెలంగాణాను బలపరుస్తూ మహబూబ్‌నగర్ జిల్లా మాడ్చంగల్‌లో ఒక సదస్సు. కరీంనగర్ జిల్లా శాలిగ్రామంలో ఒక సదస్సు జరిగింది. కరీంనగర్ జిల్లా విరిసిల్ల జాలూరా అలిజూరి గ్రామంలో కూడా మరి ఒక సదస్సు జరిగింది. దసనపల్లి తాలూరా చిమ్మన గుండారి గ్రామంలో మరొక ప్రత్యేక తెలంగాణా సదస్సు జరిగి ది.

సమితి ప్రెసిడెంట్ శ్రీ జగన్ మోహన్ రెడ్డి, శ్రీ కొరిపాటి ఎల్లారి రామయ్య, శ్రీ సత్యనారాయణరెడ్డి మొదలైనవారు హాజరైనారు.

బ్రాంచి పోస్టాఫీసుపై [illegible]

కరీంనగర్ జిల్లాలో రికార్డులు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 27— కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటలోని ద్రాంచి పోస్టాఫీసుకు కొంతమంది విద్యార్థులు గత గురువారంనాడు హఠాత్తుగా వచ్చి రికార్డులు, తనిఖీకోసం వచ్చిన మెయిలు సర్వేయర్ వస్తాంత ప్యాసిబుక్కు తీసుకుపోయారట్లు, వాటి నన్నిటిని తదుపరి తగులబెట్టినట్లు వే దిక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. పోలీసులు కేసు రిజిస్టరు చేశారు.

ఒక శాసనసభ్యుని ఇంటిముందు విన్న ధరణ జరిపినందుకు పోలీసులు 18 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

కలెక్టర్ కార్యాలయం ముందు విన్న పికెటింగ్ జరిపినందుకు వరంగల్లులో 25 మందిని అరెస్టు చేశారు

ఆర్. టి. సి. బస్సును తగులబెట్టిన సందర్భంగా ఆదిలాబాద్‌లో నిన్న ఏడుగురిని అరెస్టు చేశారు.

వరంగల్లులో పికెటింగ్ కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. కమ్యూనిస్టులు అమ్మకు "ఫరణ" [illegible] కొంతమంది బాలికలతో సహా 25 మంది బాలురను అరెస్టు చేశారు.

"శ్రీ బద్రివిశాల్ పిట్టి అరెస్టు అక్రమం"

కరీంనగర్ జిల్లా ప్రతిపక్ష నాయకుల సంయుక్త ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 27—సంయుక్త సోషలిస్టుపార్టీ ఎక్ శాసనసభ్యుడు శ్రీ బద్రి విశాల్ పిట్టిని అరెస్టు చేసి, ఆ తరువాత జాయింట్ పై విడుదల చేసినందుకు ఖండిస్తూ కరీంనగర్ జిల్లా సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ డి. వెంకటరావు కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి.హెచ్. వెంకటరామారావు, ఎస్. ఎస్. పి. పక్షాలు శ్రీ సి. అనంతరావు, శ్రీ టి. ఆర్. గోపాలరావు, జిల్లా అనసంఘం అధ్యక్షులు శ్రీ జగదీష్ చంద్రరావు, శ్రీ ఎం.ఎం.దిలావర్ మిర్జా నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

తెలంగాణా ప్రజలకు రాజ్యాంగరీత్యా రక్షణలు కల్పించాలని ఎస్.ఎస్.పి. రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రకటించిన దృష్ట్యా శ్రీ పిట్టిని అరెస్టుచేయడం విడ్డూరం దగినది కార్యం అని వారా ప్రకటనలో తెలియజేశారు. అందువలన శ్రీ బద్రి విశాల్ పిట్టిపై రాజకీయ దురుద్దేశంతో తలపెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని వారా ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

వృద్ధ కాంగ్రెస్‌వాది : మూడవ తరగతి రైలు ప్రయాణీకుడు

నెల్లూరు, ఏప్రిల్ 26—

వృద్ధకాంగ్రెస్ నాయకులు పార్టీలో కొత్తవారి ప్రవేశాన్ని అరికట్టడానికి ప్రయత్నిస్తూ, మూడవ తరగతి ప్రయాణీకులవలె ప్రవర్తించారు.

ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ వ్యవస్థ గుర్తించవుండాలని శ్రీ విభూతిమిశ్రా చెప్పినదానపై వ్యాఖ్యానిస్తూ, కాంగ్రెస్ విషయ నిర్ణయ సంఘ సమావేశంలో రైల్వేశాఖ మంత్రి డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ పైవిధంగా అన్నారు.

శ్రీ మిశ్రా తమ సమాధానంలో ఇలా వ్యాఖ్యానించారు :

"ఖరీదంతటు బుకింగ్‌వద్దకు వెళ్ళుకుంటూ వెళ్ళి టికెట్లు తీసుకురావడాన్ని మేము అంగీకరించం. ఎవరయినాసరే పక్రమ పద్ధతిలో టికెట్లు పొందాలి"

సుశిక్షితులైన కాంగ్రెసు కార్యకర్తల ఆవశ్యకత

అనధికార తీర్మానానికి నిజలింగప్ప ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26—

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదని అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప అంగీకరించారు.

అయితే ఈ విషయంలో పూర్తి పరిశీలన జరగవలసిన వర్కింగ్ కమిటీకి ఏర్పరిచేశారు.

కాంగ్రెస్ మహాసభ సందర్భంగా ఈ విషయంలో వచ్చిన ఒక అనధికార తీర్మానాన్ని అధ్యక్షులు నిజలింగప్ప ప్రతిపాదకులు శ్రీ విభూతి మిశ్రా ఉపసంహరించుకున్నారు.

పార్టీలో కార్యకర్తల పద్ధతులను వారి గత సేవలను, త్యాగాలనుబట్టి నిర్ణయించాలని, అధికార పదవులు ఎంపికకు ఒక యంత్రాంగాన్ని నియమించాలని శ్రీ మిశ్రా ప్రతిపాదించిన అనధికార తీర్మానం కొడుతున్నది.

వర్కింగ్ కమిటీ తరఫున సమాధానం చెబుతున్న డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ తానుకూడా ప్రతిపాదనను సూత్రప్రాయంగా బలపరుస్తున్నట్టు హామీ ఇచ్చారు.

అయితే అటువంటి కార్యకర్తలులేని పక్షంలో కాంగ్రెస్ దెబ్బతింటుందన్న వాదనతో ఆయన అంగీకరించలేదు.

కాంగ్రెస్ సాంఘిక, ఆర్థిక కార్యక్రమాలవల్ల విశ్వాసంగలవారికి పార్టీ ప్రవేశాన్ని నిరాకరించడంవల్ల ఆయన తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరచారు.

"మనం ప్రయత్నించు కార్మికులను, యువకులను, రైతులను, యూనివర్సిటీ విద్యార్థులను పార్టీలోకి తీసుకురావాలి"అని ఆయన అన్నారు.

కాంగ్రెసును రద్దుపరచడం, ఇతరపార్టీలతో మిశ్రమ ప్రభుత్వాలను ఏర్పరచడం వల్ల డాక్టరు సింగ్ విముఖత ప్రదర్శించారు.

అట్టి వాదన సంస్థను బలహీనపరచడానికి మాత్రమే ఉపయోగపడగలదని ఆయన హెచ్చరించారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ విభూతి మిశ్రా అధికారవర్గం ఎన్నికలలో టికెట్ పొందడంలో అన్యాయం చూడడం లేదని ఫిర్యాదు చేశారు.

పార్టీ టికెట్ లభించాలంటే రాజా లేదా రాణీ కావాలని దనవంతులకు లభించినట్లుగా అర్హత గలవారికి లభించడం లేదని ఆయన విమర్శించారు.

పార్టీ ప్రజలలో బలం తగ్గిపోతున్నదని ఇటువంటి దుస్థితి కొనగాలంటే కార్యకర్తలను నియమించడం మంచి మార్గమని ఆయన అన్నారు.

తీర్మానాన్ని బలపరుస్తూ, శ్రీ జగదీష్ కౌడేషియా పార్టీ హృదయాన్ని కోల్పోయిందని అన్నారు. పార్టీని పునరుజ్జీవం చేయకపోతే యువతరం సహకారాన్ని పంపాదించడం కష్టమని ఆయన అన్నారు.

తీర్మానాన్ని శ్రీ పి. ఎస్. అజాద్ బలపరచారు.

ముఖ్యమైన పదవులు అవకాశవాదులకు ధనవంతులకు ఇవ్వడంతో విభాయితీగల కార్యకర్తలలో విచ్ఛిన్నత పెరిగినట్టు శ్రీ గిరిధర్ లాల్‌వ్యాస్ పేర్కొన్నారు.

అరిస్టోచిన్ ఎలక్ట్రానిక్స్ యూనిట్ 48 లక్షల రూపాయల మేరకు విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేస్తున్నట్టు బెంగళూరు వార్త.

బొలారంవద్ద ప్రదర్శకులపై పోలీసుల లాఠీచార్జి

ఊరేగింపు జరపకుండా నిషేధించే నిమిత్తం

హైదరాబాద్, ఏప్రిల్ 26— నేటి ఉదయం బొలారం (పాంతంలో విద్యార్థులు ప్రదర్శించిన ఊరేగింపు జరపడానికి ప్రయత్నించిన ప్రదర్శకులను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు లాఠీలు ఉపయోగించారు.

కొందరు ప్రదర్శకులు, ఇరువురు కానిస్టేబుల్స్ గాయపరిచినట్టు తెలుస్తున్నది.

ఈ సంఘటన జరిగిన అనంతరం పోలీసుల లాఠీచార్జి వల్ల విరసన మూడకంగా ఆ ప్రాంతంలోని దుకాణాలు, హోటళ్లు మూసివేశారు.

తెలంగాణా అనుకూల నినాదాలు చేస్తూ హెచ్చరించినప్పటికి వినకుండా ప్రదర్శనలు జరుపుతున్నందున లాఠీచార్జి జరపవలసి వచ్చిందని పోలీసు వర్గాలవారు చెప్పారు.

స్లీపర్స్‌కు నిప్పు

మహబూబ్‌నగర్ దేవరకొండ మధ్య రైల్వే వంతెనపైగల స్లీపర్లను తగులబెట్టడానికి కొందరు ప్రయత్నించారు.

బెంగుళూరు, సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ ఈ విషయం తమ పెట్టి అధికారులకు చెప్పారు. రైలు రావడానికి కొద్దిగా ముందు ఒకబట్టను కిరసనాయిల్‌తో తడిపి స్లీపర్స్‌కు అంటించారు. అయితే, స్లీపర్స్‌కు నిప్పు అంటుకొనలేదని తెలుస్తున్నది.

శ్రీ సీతాఫల్ లస్కారి అరెస్టు

ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టంక్రింద పోలీసుల చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 26— నగర సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షులు సీతాఫల్ లస్కారిని బేగం బజారులో ప్రజా సమితి బహిరంగ సభలో ఉపన్యసించి బయటకురాగానే పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేశారు.

ఎవరిమీద వేరారోపణలు చేయలేకపోయినప్పటికి ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టం దుర్వినియోగపరచడాన్ని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎస్. నరసింహారెడ్డి, ఎమ్. మారవరెడ్డి ఖండించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో ముగ్గురి అరెస్టు

మహబూబ్‌నగర్ జిల్లాలో విన్న శ్రీయుతులు జనార్దనరెడ్డి, ముత్యంరెడ్డి, రంగారావులను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేశారు.

మా సాయి పేట

మాసాయిపేటపోస్టాఫీసుదగ్ధానికి సంబంధించిన కేసు సందర్భంగా పోలీసులు ఏడుగురిని అరెస్టుచేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోముగ్గురువిద్యార్థులను, కరీంనగర్ జిల్లా జగిత్యాలలో ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు.

గత రాత్రి వనపర్తి సమీపంలో జీవనను తగులపెట్టడానికి జరిగిన ప్రయత్నం పోలీసుల జోక్యం వలనంగా విఫలమయింది.

మంత్రినారాయణరెడ్డికి శస్త్రచికిత్స

ఏప్రిల్ 15న ముక్కుపై తగిలిన రాళ్ల దెబ్బలకు చికిత్స

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 26— గత 15 వ తేదీనాడు దుండగులు విసిరిన రాళ్ళు తగిలి కార్మిక శాఖా మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ముక్కుకు తగిలిన గాయానికి నేడు ధిల్లీలో అఖిల భారత వైద్య శాస్త్ర ఇన్‌స్టిట్యూట్‌లో శస్త్రచికిత్స జరిగింది.

విరిగిన ముక్కు ఎముకను సరిచేశారు. అయన సంతృప్తికరంగా కోలుకుంటున్నారు. మంత్రి చికిత్స నిమిత్తం మరి పదిరోజులు అస్పత్రిలో వుంటారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయన మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర సి. సి. పి. అధ్యక్షులు కేంద్ర ఆరోగ్య శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ ఎస్. శంకరశేఖర్ ప్రభృతులు శ్రీ నారాయణరెడ్డిని అస్పత్రిలో కలుసుకుని పరామర్శించారు.

ఎవరు ఎవరితో కలహించారు ?

ఎ. ఐ. సి. సి. సభలలో తలయెత్తిన ప్రశ్న

నెల్లూరు, ఏప్రిల్ 26— ఆర్థిక కార్యక్రమాల పరిశీలను ఏర్పాటుచేసిన విషయం వర్గజనంపు ఉపసంఘం చర్చల సందర్భంగా ఒక ప్రశ్న తలయెత్తింది.

ఎవరు ఎవరితో పోట్లాడారు ?

చర్చ మొత్తం పూర్తిఅయిన తరువాత కూడా ఈ ప్రశ్నకు సమాధానం దొరకలేదు.

ఉపసంఘాలు చర్చలు జరుపుతున్న గదులవద్ద వున్న పరండా కొనకి వెళ్ళిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అక్కడ తన సహచరులతో తటపటాయిస్తున్న శ్రీ చంద్రశేఖర్‌ను చూశారు.

"మీరూ బాయితో మీకుతకలహం ఎందుకు? అది అనవసరమా?" అని ఆమె అడిగినప్పుడు శ్రీ చంద్రశేఖర్‌ను అడిగారు.

సమాధానం వెంటనే వచ్చింది: "లేదండీ ? నేను ఎప్పుడూ అయనతో కలహానికి దిగలేదు. అయనే కోరి మాతో తగాదా తెచ్చుకొంటున్నారు."

అంతకు ముందు చర్చలలో శ్రీ మురార్జీ దేశాయ్‌కి, శ్రీ చంద్రశేఖర్, శ్రీ మోహన్ ధారియాలకు మధ్య జరిగిన సంభాషణను సంబంధించిన ప్రస్తావన ఇది.

శ్రీ చంద్రశేఖర్‌తో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఫొటో

నెల్లూరు, ఏప్రిల్ 26—యంగ్ టర్క్ నాయకులు శ్రీ చంద్రశేఖర్, శ్రీ మోహన్ ధారియాలతో కలసి ఫొటో తీయించుకొనడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒకక్షణం తటపటాయించారు.

అయితే వెంటనే పెద్దగా నవ్వుతూ, 'సరే కానివ్వండి' అని ఫొటోకు సిద్ధ పడుతూ అయితే, నేనుదారి ప్రమాదకరమైన సహచరులతో వున్నాను అని అన్నారు.

ఇండో-పాక్ సంబంధాలు

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు సందేశం

రావల్పిండి, ఏప్రిల్ 26— గౌరవప్రదమైన ప్రాంతవిరోధాలపై సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడం ద్వారా ఉభయ దేశాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి తీసుకోవ్చే కృషికి సహకరించడానికి తాము సంతోషించగలమని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ నేడు రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ అధ్యక్ష పదవికి స్వీకరించే సందర్భంలో యాహ్యాఖాన్‌కు రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ పంపిన సందేశానికి నేడు పాక్ ప్రెసిడెంట్ సమాధానం పంపారు.

ఉభయ దేశాల పంచాయితీలద్వారా సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు కృషి చేయగలవని ఆశాభావాన్ని రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ తెలియజేశారు.

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు

రిజర్వు బ్యాంకు నుంచి లభించడంలేదని 'యంగ్‌టర్క్స్' నాయకుడు శ్రీ ధారియా విమర్శ

ఫరీదాబాద్ కాంగ్రెసు ఆర్థిక ఉపసంఘం చర్చలలో బ్యాంకులను జాతీయం చేయాలని సూచన

నెల్లూరు, ఏప్రిల్ 27—

రిజర్వు బ్యాంకు ఋణసౌకర్యాలు వ్యవసాయదారులకు సరిగా లభించడంలేదని యంగ్‌టర్క్స్ నాయకుడు శ్రీ మోహన్ ధారియా విమర్శించారు.

కాంగ్రెసు సాంఘిక, ఆర్థిక విధానాల చర్చకు ఫరీదాబాద్ మహాసభ విషయ నిర్ణయ సంఘం ఏర్పాటు చేసిన ఉపసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అయన ఈ విమర్శ చేశారు.

(ఆర్థిక ఉపసంఘంలో చర్చకు "ఆంధ్రజ్యోతి" అందినంతవరకు విన్నవే ప్రచురించింది. మరికొన్ని వివరాలను ఈ దిగువ పొందుపరచుచున్నాము. —ఎడిటర్)

అప్పుడు ఉప ప్రధాని తొక్కిసలాట చేసుకొని శ్రీ ధారియా చెబుతున్నది పరిశీలనీయ అని అన్నారు

శ్రీ దేశాయ్ తన ప్రసంగానికి అడ్డు తగిలినే తాను ప్రసంగించబోనని శ్రీ ధారియా అన్నారు.

దానితో వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగిన పలితంగా శ్రీ ధారియా తన ప్రసంగాన్ని అసంపూర్తిగా ముగించారు.

బ్యాంకులను జాతీయం చేయాలన్న శ్రీ ధారియా మాటనుకు శ్రీమతి పాన్మతి విగిమ్ మద్దతునిచ్చారు.

పార్టీ నాయకత్వంలో చీలికలను అమె గర్హించారు. ఈ చీలికలవల్ల పార్టీ ఆమోదించిన తీర్మానాలు సరిగా అమలు జరగడంలేదని శ్రీ మతి పాన్మతి విగిమ్ చెప్పారు.

పార్టీ నాయకత్వంలో చీలికలను అమె గర్హించారు. ఈ చీలికలవల్ల పార్టీ ఆమోదించిన తీర్మానాలు సరిగా అమలు జరగడంలేదని శ్రీ మతి పాన్మతి విగిమ్ చెప్పారు.

పార్టీ బోనస్‌కు ఇవ్వగా పురోగమించాలని కోరుకొనే శ్రీ ధారియా. తదితరులు పార్టీ నిర్ణయాలు అమలు జరిగేటట్టు చూడడానికి వ్యక్తిగతంగా కృషిచేయాలని అమె అభ్యర్థించారు.

బ్యాంకుల అజమాయిషీ విషయంలో ప్రభుత్వం విధానాన్ని అడు మాపాలలోనే పునఃపరిశీలించడం పొరపాటని శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రభుత్వం అజమాయిషీని కట్టు దిట్టం చేయడానికి ఇతర చర్యలు తీసుకోగలమని అయన చెప్పారు. ఈ దశలో శ్రీ ధారియా జోక్యంచేసుకొని ప్రభుత్వ అజమాయిషీ విఫలమైనదని ప్రతి ఒక్కరికీ తెలుసునని చెప్పారు.

ప్రసంగానికి మధ్యలో అడ్డు తగలడం తన కిష్టంలేదని శ్రీ దేశాయ్ అన్నారు. దానికి శ్రీ ధారియా సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ ఇంకను ముందు తన ప్రసంగానికి అడ్డు తగిలారని అన్నారు.

తన వాదనను వివరించడానికి ఉప ప్రధానికి అవకాశమివ్వాలని శ్రీ ఎస్. డి. మిశ్రా కోరడంతో శ్రీ దేశాయి, అయనకు మధ్య వాగ్వివాదం జరిగింది.

ధాన్యాలలో వర్తకభాగాన్ని అది కొనుగోలు చేసున్నదని అన్నారు

అదే విధంగా దిగుమతి, ఎగుమతి వ్యాపారంలో ప్రభుత్వ వాణిజ్యసంస్థవాటా కూడా పెరిగినదని ఉపప్రధాని చెప్పారు.

చర్చలలో శ్రీ ముదాస్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ ధారియాల మధ్య వాగ్వివాదం జరిగినప్పుడు ఇరువురు పరస్పరం ఆక్షేపణీయ పదాలు వాడుకున్నారు.

కాంగ్రెసు సాంఘిక, ఆర్థిక విధానాలను అమలు జరపవలసింది శ్రీ మురార్జీ దేశాయ్ కాదని. అ ఉపసంఘానికి అయన అధ్యక్షత వహించాడని శ్రీ ధారియా అన్నారు.

దానికి శ్రీ దేశాయ్ సమాధానం చెబుతూ ఈ పదవి తాను కోరలేదని, వర్కింగ్ కమిటీ, ప్రధాని ఈ నిర్ణయం చేశారని అన్నారు

శ్రీ ధారియా, శ్రీ భగవన్ దూ అజాద్ శ్రీ కృష్ణకాంత్, శ్రీ చంద్రశేఖర్ ల కోర్కెనుసరించి బ్యాంకుల విషయమే కాకుండా, ఏది అంశాల కార్యక్రమంలోని ఇతర విషయాలను గురించి ప్రభుత్వం ఏమిచేసిందో శ్రీ దేశాయ్ వివరించారు.

ఆ కార్యక్రమం అమలు జరపవలసిన, ఏర్పాటా అమలు జరిపితే "కష్టిటి తుడుపు" గాను జరిగిందని వారు విమర్శించారు.

శ్రీ జెయిన్ విమర్శ

మాజీ ఆహార శాఖామంత్రి శ్రీ ఏ. పి. జెయిన్ మాట్లాడుతూ. రెండు సంవత్సరాల క్రితం ఏ. ఐ. సి. సి. ఆమోదించిన పది అంశాల కార్యక్రమం అమలు జరపడానికి నిర్దిష్టంగా చేసింది ఏమీలేదని విమర్శించారు.

పేదీపర్యులను ప్రత్యేక పోర్కార్లను రద్దుచేయడానికి పార్టీ ఆమోదించినప్పుడు మాజీ రాజాలలో సంప్రతింపులు జరపవలసిన అవసరం ఏమి వచ్చిందని అయిన ప్రశ్నించారు. భూ సంస్కరణల అభివృద్ధి గురించి ప్రస్తావించి, వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు ఆశించిన మేరకు అమలు జరుపలేదని శ్రీ జెయిన్ చెప్పారు. గుత్తసంస్థలవిరోధంలో కూడా ఆశించిన పలితాలు రాలేదని సంపద కేంద్రీకరణను గాని, గుత్తసంస్థల పెరుగుదలనుగాని నిలవరించడంలేదని అయన చెప్పారు.

శ్రీ మాలవీయా ప్రసంగం

శ్రీ కె. డి. మాలవీయా ప్రసంగిస్తూ, దేశంలో కాంగ్రెసుకూ సోషలిజం స్థాపించడానికుంటే, ఉత్పత్తి, సంపదల ప్రభుత్వాలలోనే వుండాలనిచెప్పారు.

బ్యాంకులపై సామాజిక యాజమాన్యాన్ని అయన వ్యతిరేకించారు. క్రమక్రమేణా అమలు జరిపే విధానాన్ని అనుసరించడం మూలంగా సోషలిజం నిర్మించేందుకు చేసిన ప్రయత్నాలలో పార్టీ విపరీతమైందని తాను భావిస్తున్నట్టు శ్రీ మాలవ్యా చెప్పారు.

ప్రస్తుత యువతరానికి ఆ విధానం ఆంగీకారం కాదని. ఈ విధానాన్ని కొనసాగించినట్లయితే, నాయకత్వంలో మనం వుండడానికి వారు అనుమతించరని అయన హెచ్చరించారు.

పార్టీ సాహసోపేతమైన నిర్ణయం చేయాలని. సోషలిజం సాధించేందుకు కాలపరిమితి నిర్ణయించాలని అయన కోరారు. ప్రధాన విషయాలను గురించి స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.

శ్రీ దేబర్ ప్రసంగం

కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. దేబర్ మాట్లాడుతూ. చిన్న పరిశ్రమదారులను, గ్రామీణ పరిశ్రమదారులను ఋణసౌకర్యం లభ్యంకానందుకు విమర్శించారు.

భారీ పరిశ్రమల విషయం కంటె చిన్న పరిశ్రమల అభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఖల్యం బాగా కనిపిస్తున్నదని అయన అన్నారు.

అర్థికాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడుతున్న ఈ పరిశ్రమలను పరవశ మార్కెటింగ్ విషయంలో తోడ్పడడానికి పెంచవలసిన చర్య తీసుకోవాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

కార్మికులు, యువకులు, గ్రామీణ ప్రజలు పార్టీ కార్యక్రమాలలోను, విధానాలలోను పాల్గొనవలసిన కాంగ్రెస్ ప్రజలపార్టీగా అభివృద్ధి చెందవలసి శ్రీ దేబర్ చెప్పారు.

ప్రస్తుత యువతరానికి ఆ విధానం ఆంగీకారం కాదని. ఈ విధానాన్ని కొనసాగించినట్లయితే, నాయకత్వంలో మనం వుండడానికి వారు అనుమతించరని అయన హెచ్చరించారు.

పార్టీ సాహసోపేతమైన నిర్ణయం చేయాలని. సోషలిజం సాధించేందుకు కాలపరిమితి నిర్ణయించాలని అయన కోరారు. ప్రధాన విషయాలను గురించి స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.

శ్రీ దేబర్ ప్రసంగం

కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. దేబర్ మాట్లాడుతూ. చిన్న పరిశ్రమదారులను, గ్రామీణ పరిశ్రమదారులను ఋణసౌకర్యం లభ్యంకానందుకు విమర్శించారు.

భారీ పరిశ్రమల విషయం కంటె చిన్న పరిశ్రమల అభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఖల్యం బాగా కనిపిస్తున్నదని అయన అన్నారు.

అర్థికాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడుతున్న ఈ పరిశ్రమలను పరవశ మార్కెటింగ్ విషయంలో తోడ్పడడానికి పెంచవలసిన చర్య తీసుకోవాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

కార్మికులు, యువకులు, గ్రామీణ ప్రజలు పార్టీ కార్యక్రమాలలోను, విధానాలలోను పాల్గొనవలసిన కాంగ్రెస్ ప్రజలపార్టీగా అభివృద్ధి చెందవలసి శ్రీ దేబర్ చెప్పారు.

పంజాబ్ మంత్రివర్గం విస్తరణ

జలంధర్, ఏప్రిల్ 26— అయిదుగురు సభ్యులు గల గుర్నాంసింగ్ మంత్రివర్గం విస్తరణ సంభవమని తెలియవచ్చింది.

మంత్రి వర్గ విస్తరణ రెండు దశలలో జరుగుతుంది.

కొందరు మంత్రులను ఒకటి రెండు రోజులలో నియమించవచ్చునని మిగిలిన వారిని నెం రోజుల తరువాత నియమించవచ్చునని అంటున్నారు.

తెలంగాణా సమస్యపై తుది నిర్ణయం ప్రజలదే

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

ముఖ్యమంత్రి వైఖరిపట్ల కె. వి. రంగారెడ్డి విమర్శ

తెలంగాణా ఆందోళన గురించి కేంద్రానికి సరైనసమాచారాన్ని తెలపడంలేదని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 27—

తెలంగాణా ఆందోళన గురించి ముఖ్యమంత్రి, ఆయన మంత్రి వర్గ సభ్యులు "అసత్య" సమాచారాన్ని అందజేసి, ప్రధానిని పెదదారి పట్టిస్తున్నట్టు రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి నేడు ఆరోపించారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన ప్రజా ఉద్యమంగాదన్న విషయాన్ని పండాయితీ లకు ఎన్నికలను నిర్వహించడం ద్వారా తెలియ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని శ్రీ రంగారెడ్డి సవాల్ చేశారు.

తెలంగాణా ఉద్యమంతో ప్రజలకు ఎటి వంటి సంబంధం లేదని భావించే పక్షంలో, పంచాయితీ ఎన్నికలను వాయిదా వేయడానికి ప్రభుత్వం ఎందుకు నిర్ణయించవలసి వచ్చిందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

తమ స్వప్రయోజనాలను సరిదిద్దుకొనడం కొనసాగించే ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారని శ్రీ రంగారెడ్డి ఆరోపించారు. వారు నిజంగా ప్రజల ప్రయోజనాలను పరిరక్షించే విషయంలో అనాసక్తి కలవారని ఆయన అన్నారు.

తెలంగాణాలో ఘర్షణలను కొనుగోలు చేసి, తెలంగాణా ప్రజలను కేవలం కార్మికులుగా మార్చడానికి అంగీకరించిన తెలంగాణా మంత్రులు, ముఖ్యమంత్రి ఎందుకు అనుమతించారని కూడా ఆయన ప్రశ్నించారు.

తెలంగాణా రక్షణలు విషయమ్యాయుడు శ్రీ రంగారెడ్డి అన్నారు. "తెలంగాణా ప్రజలు పొరుగుగా" తాను పాలకులుగా అంధ్రులను ప్రజలిన అభిప్రాయాన్ని, అధికార్యాన్ని ఎటి చూస్తున్నారని. అన్నదాన్ని ద్వారా గాని లేదా చర్చల ద్వారా గాని, నివారించడానికి వాస్తవంకాదని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రుల అధికృత పోలీసులు, వారుచేసిన తప్పిదాలను గురించి స్వేచ్ఛగా ప్రధాని నెహ్రూకు తాను అనేక పర్యాయాలు నివేదించడం జరిగిందని ఆయన అన్నారు. నెహ్రూవంటి గొప్ప వాడుకుడే తనంత కాను పరిరించలేని ఈ తప్పిదాలను, అవకతవకలను "ఇంకెవరు మాత్రం" సవరించగలరని ఆయన ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూకూడా ఆంధ్రప్రదేశ్ అవతరణను ఒక వివాహంతో పోల్చి, పాలు రక్తం కుదురని పక్షంలో విడాకులిచ్చుకొనవచ్చునని అంగీకరించారని శ్రీ రంగారెడ్డి పెర్కొన్నారు.

స్వప్రయోజనాల సాధన నిమిత్తం, తెలంగాణా ఆందోళన గురించి కేంద్రానికి ముఖ్యమంత్రి వక్రమైన సమాచారాన్ని అందించలేదని కూడా ఆయన విమర్శించారు. అందువల్లనే తెలంగాణా మిగులు నిధులను అంధ్రనాశేయడానికి కనీసం తెలంగాణా మంత్రులు కూడా సైర్యంగా ముందుకు రావడంలేదని శ్రీ రంగారెడ్డి ఆరోపించారు.

డిటెన్యూల విడుదల

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువు

హైదరాబాద్, ఏప్రిల్ 27— ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద డిటెయిన్ చేసిన వ్యక్తుల నందరిని రేపు విడుదల చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

తెలంగాణా ఎస్.జి.ఓ.ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. ఆచార్ నేడు ఈ తరగతి క్రిందికి రానందున, ఆయన డిటెన్షన్ కొనసాగుతుందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఖమ్మం జిల్లాలో నక్సలైట్ల దాడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27— ఖమ్మం జిల్లా వెంకటాపురం పంచాయితీ పోలీస్ స్టేషన్ క్రిందనున్న ఎర్రగుర్తి గ్రామంపై గత బుధవారంనాడు కమ్యూనిస్టు విప్లవకారులనిచెప్పబడే వారు సుమారు ఎన్నెందుమంది దాడిచేసి తుపాకి లీసుకుపోయినట్టు ఇక్కడ కేంద్ర పోలీసు కార్యాలయానికి అలస్యంగా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఆ జిల్లాలో ఇంతకు ముందు కూడా కమ్యూనిస్టు విప్లవకారులు రెండు చోట్ల దోపిడీలు చేశారు.



అధికారానికి రావడానికి యువతరానికి పాఠాలు — 4

రాయవరం సమితిలో 'ఐ.ఆర్.8' పట్ల ఆసక్తి

51 గ్రామాలకు చెందిన 11 వేల ఎకరాలలో ప్రస్తుతం ఈ వంగడాన్ని వేసినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, ఏప్రిల్ 27—

తూర్పు గోదావరి జిల్లా రాయవరం పంచాయతీ సమితికి చెందిన 51 గ్రామాలలో ప్రస్తుతం 11 వేల ఎకరాలలో "ఐ ఆర్. 8" వరి వంగడాన్ని ఊడ్చినట్టు, ఆ ప్రాంతంలో ఇది సగటున ఎకరాకు నాలుగు పుట్ల దిగుబడి ఇస్తున్నట్టు, ఈ వంగడంపట్ల రైతులు ఆసక్తిని కనబరుస్తున్నట్టు తెలుస్తున్నది.

రాయవరం పంచాయతీ సమితి అధికారి హోర్తుత్తి పథకంగా చేపట్టిన కార్యక్రమంలో "ఐ ఆర్-8" ధాన్యాన్ని పండించడంలో ప్రథమ స్థానాన్ని అందించిన్నదని ఆ సమితి అభివృద్ధి అధికారి శ్రీ పి. వెంకటేశ్వరరావు మొన్న ఇక్కడి నుంచి వెళ్ళిన వర్తకాలేఖరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

జిల్లా వ్యవసాయాధికారి శ్రీ ఎం. గులాం మహమ్మదు షెరీఫ్, పప్పు రక్షణాధికారి శ్రీ ఎం. నారాయణరావు, ఆగ్రోనమిస్టు శ్రీ ఎ గోపాలకృష్ణ, సమితి ఆర్థిక సంబంధ అధికారి శ్రీ కె వి. రావులు వర్తకాలేఖరులతో పాల్గొన్నారు.

ఈ ప్రత్యేక ధాన్యపు వంగడాన్ని 1967లో మొట్టమొదట పరీక్షగా రాజమండ్రిలో ప్రయత్నించారు. పాలకొడు, పెరగతోడు, తాడేశ్వరం, కొమరిపాలెం, తొప్పిపాడి గ్రామాలలో 1 650 ఎకరాలలో తీసిన పండించి చూశారు.

రైతులు "ఐ ఆర్. 8" పండించడం లోని ప్రాముఖ్యాన్ని బాగా గుర్తించారు. వారిలో సాధారణంగా అందరు ఆర్థికంగా బాగా బాగుపడినారు.

ప్రభుత్వం విధానం

అయితే, "ఐ. ఆర్. 8" ధాన్యాన్ని పండించే రైతులు తాము పండించే ఈ రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనడం లేదని, ఆ విధంగా ప్రభుత్వమే కొనే పద్ధతి పరిందకపోతే రైతుకు అరకం ధాన్యం అమ్ముకోవడం కష్టం కాగలదని, రైతులలో ఒక విధమైన విరుద్ధాభిప్రాయం అవరింపగలదని అంటున్నారు.

ఈ రకం ధాన్యం పంట తరచు తెగుళ్ళకు గురవుతున్నదని, ఈ తెగుళ్ళు రాని సీజనులో కంటె మొదటి పంట కాలంలోనే ఎక్కువ వస్తున్నాయని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాఖవారు ఎప్పటికప్పుడు తెగుళ్ళ నివారణకు సరయిన సలహాలు నిస్తున్నారు.

నేటి పరిస్థితి, మరికొన్ని వాణిజ్య బ్యాంకుల వారు వ్యవసాయ పెట్టుబడులకు ముందుకు వస్తున్నారని పాలకోడులో నివసించే అభ్యుదయ రైతు శ్రీ ఏలేటి నారాయణమూర్తి తెలిపారు.

కొబ్బరి తోటలు

పంచాయితీలకు ఆర్థిక వనరులను సమకూర్చే నిమిత్తం రాయవరం పంచాయితీ సమితి కొబ్బరితోట్ల పెంపకాన్ని పెద్దఎత్తున చేపట్టనది.

సమితిలోని అన్ని పంచాయితీలకు చెరువులో చేపల పెంపకం వలన కూడా ఆదాయం పెరుగుతున్నది.

కొత్త వంగడాలు

రాయవరం పంచాయితీ సమితిలోని కొన్ని గ్రామాలలో ప్రయోగాత్మకంగా అధికాహారోత్పత్తిచేసే "పద్మ", "హంప" అనే కొత్త వరి వంగడాలను కూడా కొన్ని ఎకరాలలో ఈ రాబి పంట కాలంలోనే పండిస్తున్నారు.

పోలవరం వద్ద బియ్యం అక్రమ రవాణా నిరోధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, ఏప్రిల్ 27— ఇటీవల పోలవరం లాంచి రేవులో 46 క్వింటాళ్ళు బియ్యం అక్రమ రవాణా జరుగుతుందగా అనిస్టెంటు గ్రేయిన్ పర్చేజింగ్ అఫీసరు శ్రీ కె. రామేశ్వరరావు స్వీకరించిన సమాచారమును పట్టుకుని స్వాధీనపరచుకొన్నారు.

పోలవరం నుంచి ఖమ్మం జిల్లాకు ఇటీవల 66క్వింటాళ్ళు 64కిలోగ్రాముల బియ్యం దొంగ రవాణా జరుగుతుండగా పోలవరం అనిస్టెంటు గ్రేయిను పర్చేజింగు అఫీసరు శ్రీ కె. రామేశ్వరరావు వారి సిబ్బందితో పట్టుకుని స్వాధీనపరచుకొన్నారు.

విజయవాడ, ఏప్రిల్ 27— ఇక్కడి సూర్యారావు పేట ప్రకాశం రోడ్డులోని విజయదాల విద్యామందిర్ పండగ వార్షికోత్సవం 29వ తేదీ సాయంత్రం జరుగనున్నట్లు డాక్టర్ కొల్లి కృష్ణకుమారి అధ్యక్షతన జరుగుతుంది, శ్రీమతి ఎం. హేమలత సహకారం ప్రదానం చేస్తారు.

తెలంగాణా ఆందోళన

'బాధ్యత ముఖ్యంగా బ్రహ్మానందరెడ్డిదే'

శ్రీ కృష్ణమోహనరావు స్పష్టీకరణ

నందిగామ, ఏప్రిల్ 27— రాష్ట్ర రాజధాని ప్రజల సంఘం విభాగ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు నేడు ఈ కింది ప్రకటన చేశారు:

"ఇటీవల కొంతమంది కాంగ్రెసు నాయకుల ప్రకటనలు, ఉపన్యాసాల తీరు తెన్నులు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తున్నది. కొంతమంది అగ్రనాయకులు ఉపముఖ్యమంత్రి పదవిని అడిగిందాలనే కాంక్షతోనూ, మరి కొంతమంది రాబోయే మంత్రి వర్గ విస్తరణ జాబితాలో తమ పేరు కూడా ఏదో ఒక విధంగా చేరేటంగా చేయడం కోసం అసలు విషయాన్ని ప్రక్కకు నెట్టి శ్రీ బ్రహ్మానందరెడ్డికి బ్రహ్మరథం పడుతుండడం శోచనీయం.

"1956 నుంచి జరిగిన పరిణామాలకు, అప్పటినుంచి మంత్రివర్గంలో వున్నారు. ఎంతో కొంతకాలం మంత్రి పదవుల బాధ్యతలను నిర్వహించిన వారందరు బాధ్యులే.

"ముఖ్యంగా ఢిల్లీ కాలం ఆర్థిక మంత్రిగా వుండి, మిగతా వారి కంటె ఎక్కువ కాలముండిన ముఖ్యమంత్రిగా వుంటున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి అందులో ప్రథములు అవుతారు.

"కనుక చేసిన తప్పులకు సముచితమైన శిక్షను అనుభవించడం నైతికంగా సమంజసం, సక్రమం.

"శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం పైదొంగి. నూతన వాయకత్వానికి అవకాశాన్ని కలుగచేయడం సముచితం.

"శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయకపోతే ఆ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలనను విధించడం ఒక్కటే ప్రస్తుత విషమ పరిస్థితి పరిష్కారమార్గం."

పదకొండు మంది డిటెన్యూల విడుదల

హైకోర్టు ఉత్తరువు

హైదరాబాద్, ఏప్రిల్ 28— ఆందోళన సందర్భంగా అరెస్టయిన 11 మందిని విడుదలచేయాలని హైకోర్టు నిన్న ఆదేశించింది.

వీరు శ్రీయుతులు ఎ. మదన్ మోహన్, జి. మల్లికార్జున్, ఎ. వెంకటేశ్వరరావు, పాండురంగారెడ్డి, కల్వకుర్తి సమితి అధ్యక్షులు, వేమార్పెట్కి చెందిన డాక్టరు నరసాగౌడ్, కల్వకుర్తికి చెందిన శ్రీ దామోదర్ రెడ్డి, విశాఖపట్నానికి చెందిన శ్రీయుతులు అప్పలనరెడ్డి, సాయిరెడ్డి, ప్రభాకర రెడ్డి, రాజేశ్వర రెడ్డి విద్యార్థినాయకులు పుల్లారెడ్డి.

బోధన్‌లో 54 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 27 — ఈ నెల 23 వ తేదీ రాత్రి బోధన్ తాలూకా పాలూరాలో జరిగిన తెలంగాణా సదస్సుకు హాజరై బోధన్‌కు లారీలో తిరిగివస్తున్న 54 మంది యువకులను బోధన్ పోలీసులు అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌లో వుంచారు.

ఈ అరెస్టులకు కారణం అదిగడానికిపోలీస్ స్టేషన్‌కు వచ్చిన తెలంగాణా ప్రజాసమితి బోధన్ తాలూకాశాఖ కార్యకర్త శ్రీమాదుతి రావును కూడా పోలీసు అధికారులు తీవ్రంగా కొట్టి పోలీసు స్టేషనులో వుంచారు.

ఈ సంఘటనను విని బోధన్ తాలూకా ప్రజలందరూ పోలీసు దర్శనం విరసించారు.

శ్రీ మాదుతీరావు పట్ల చేయి చేసుకున్న పోలీసు అధికారులను శిక్షించవలసిన పోలీసు జులుంను వెంటనే అరికట్టకపోతే తీవ్ర ఎరిగాయాలు. ప్రతీకార దర్శనం ప్రాంతంగా కొగలవని తాలూకా నాయకులు జిల్లా ఉన్నతాధికారులను హెచ్చరించారు.

64 మంది యువకులను తామును ఇవాంతాకి విడుదలచేయగా, దివ్యాటి కలకలు వీరందరికి 15 రోజుల జైలు శిక్షను విధించి నిజామాబాద్ జైలుకు పంపారు.

మంత్రివర్గం మార్పుకై సత్తెనపల్లిలో వర్తకుల సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సత్తెనపల్లి, ఏప్రిల్ 27— పట్టణ మందుల వ్యాపారస్థుల సంఘం సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ కందిమల్ల వీర రాఘవయ్య అధ్యక్షతన జరిగినది.

కొత్తవారిగా ఉంటూ సొంత ఇళ్ళందలను పురస్కరించుకొని తమ పదవికి రాజీనామా ఇచ్చిన శ్రీ వెన్నా లక్ష్మీ కోటేశ్వరరావు స్థానంలో శ్రీ కొమ్మూరావూరి వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

సమైక్య ఆంధ్ర పదేళ్ళ వరకే దేశాభివృద్ధికి ఎక్కువ అవకాశాలు వున్నాయని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చవేసికాని, అవసరమైతే దాన్ని పూర్తిగా బర్తరఫ్ చేసికాని ఆంధ్రులందరి పక్షపాతాలకి భిన్నం జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వీరు తీర్మానించారు.

శ్రీ కొమ్మూరావూరి రాములు కృతజ్ఞతాభివందనంలో సమావేశం ముగిసింది.

శ్రీ ఎ. సూర్యనారాయణ నిరశన దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 27 — పాలకుర్తి చెందిన విద్యార్థుల సంఘం ప్రస్తుతం శ్రీ ఎ సూర్యనారాయణ సహాయ శ్రీనగర్ కాలనీ వద్ద నాలుగు రోజులుగా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నాడు. నిన్నటి ఆయన అయిదు పౌమల బరువును కోల్పోయాడు.

షాదనగర్ వర్కింగ్ ఇన్‌స్పెక్టరీను తక్షణమే తొలగించాలని, ఈ తాలూకాలో ఈ నెల 15వ తేదీన కారణరహితంగా నిర్బంధించిన విద్యార్థులపై ఆరోపించిన కేసులను ఉపసంహరించాలని బి.కిసూర్యనారాయణ గట్టిగా కోరుతున్నారు.

రేవుపల్లి గ్రామంలో ప్రేలుడు

ఇరువురు స్త్రీలకు, ఒక బాలునికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27—శ్రీకాకుళం జిల్లా రేవుపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన ఒక ప్రేలుడు సందర్భంగా ఇద్దరు స్త్రీలకు, ఒక బాలునికి గాయాలు తగిలాయి.

పొలంలో కర్రల జంతువులను దంపడానికి పెట్టిన ఒక ప్రేలుడు పదార్థం ఆ బాలుడు పట్టుకుని, తెరవడానికి ప్రయత్నించినట్టు, అందువల్ల ప్రేలుడు సంభవించినట్టు తెలుస్తున్నది.

కాకినాడలో శ్రీ పైండా సత్యనారాయణమూర్తి కాలధర్మం

ప్రముఖ వదాన్యులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, ఏప్రిల్ 27— "రాపు బహద్దరు" పైండా వెంకట చలపతి చతుర్థ పుత్రుడు శ్రీ పైండా సత్యనారాయణమూర్తి జమిందారు 26 వ తేదీ రాత్రి తమ 80 వ ఏట ఇక్కడ కాలధర్మం చెందారు.

ఈయనకు భార్య, ముగ్గురు కుమారులు, 12 మంది కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రు వున్నారు.

ఈయన పైండాపారి ద్రాక్షారామ క్షేత్రానికి ముఖ్య ధర్మకర్త.

శ్రీ సత్యనారాయణమూర్తి భద్రాచలం శ్రీ సీతారాముల సన్నిధిలో క్షేత్రం విద్యాదానానికి రు 50 వేలు, యాత్రికుల భోజనం నిమిత్తం శాశ్వతనిధికి రు. 50 వేలు, రాజమండ్రిపురం కాలేజికి లక్ష కాకినాడ రంగరాయ వైద్య కళాశాలకు అర లక్ష, ద్రాక్షారామంలో గ్రంథాలయానికి రెండు వేలు కాకినాడ శ్రీలక్ష్మీ కళాశాలకు రు. 25 వేలు, కొవ్వూరు శ్రీలక్ష్మి సంస్కృత పాఠశాలకు భూరి విరాళాలు ఇచ్చారు.

ద్రాక్షారామంలో ఉన్నత పాఠశాలను, కాకినాడలో సంస్కృత విద్యా పీఠాన్ని ఆయన స్థాపించారు.

శ్రీ సత్యనారాయణమూర్తి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ పైండా శ్రీరామకృష్ణమూర్తి స్థానిక రంగరాయ వైద్య కళాశాల పాలకవర్గం సభ్యులు.

మీనంబాకం విమానాశ్రయంలో ప్రయాణీకుల సౌకర్యార్థంచేసే ఏర్పాట్ల విషయమై అధికారులు శ్రద్ధవహిస్తున్నట్లు, స్వదేశీయులకు, విదేశీయులకు ప్రత్యేకమైన విశ్రాంతి శాలలు ఏర్పాటు చేయనున్నట్టు మద్రాసు వార్త.

ఎల్లారెడ్డి సమీపంలో లారీ ప్రమాదం

నలుగురి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27— కామారెడ్డి జంక్షన్—ఎల్లారెడ్డి గ్రామం మధ్య మొన్న జరిగిన ఒక లారీ ప్రమాదంలో నలుగురు మరణించినట్టు పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం తెలుపుతున్నది. మిగిలిన వివరాలు తెలియరాలేదు.

ఆకాశవాణి

మంగళవారం ఏప్రిల్ 29

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొంచనసలు, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంగీత కచేరి (జూనియర్లు) 8.15 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి. 1.30 ఆంగ్లములో వార్తలు, 1.40 పనిదినంటలు 1.50 తెలుగులో వార్తలు. 2.00 వాతావరణసూచన, సా॥5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 పురాణకాలక్షేపం, 6.30 కల్పలత. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పంటసీమలు. 7.45 రేడియో వార్తావాహిని. 8.15 ఢిల్లీ నుంచి రిలె. 8.20 గానమధుర 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 లలిత సంగీతం, 9.30 హరికథ 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం. 6.35 భక్తిరంజని. 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాడవలె, 7.45 సంకీర్తనం. 7.55 సూక్తిముక్తావళి. 8.00 హిందీలోవార్తలు, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వద్యపఠనం, 7.30 లలితసంగీతం, 7.45 వార్తావాహిని. 8.00 మీరుకోరిన పాటలు, 8.54 వాద్యసంగీతం 9.00 ఆంగ్లంలోవార్తలు, 10.30 ఆంగ్లంలోవార్తలు. 10.35జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 సుగమసంగీత్ 7.00 నిజాం5 మ॥ 2.00 శాస్త్రీయ సంగీత్, 2.30 స్త్రీల కార్యక్రమం, 8.00 ప్రసంగం 8.15 రేడియో న్యూస్‌రీల్ 9.00 చిత్రపట్ సే 9.15 ఉర్దూలో వార్తలు, 10.00 నిజాం 10.30 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సంగీతమృదంగం, 8.45 కీర్తనం జరి 10.30 పాహాజ్. 10.55 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1.00 స్త్రీలకు (తమిళం) 1.30 చిత్రగానం 1.40 వాద్య గోష్ఠి, సా॥ 5.30 కార్మికులకార్యక్రమం, 6.00 విరామసంగీతం, 6.30 వాద్యసంగీతం, 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు, 8.00 ప్రసంగం 8.15 దుదాదీమీరు బాటిక,8.45 వాద్య సంగీతం 9.00ఆంగ్లంలోవార్తలు, 11.00 జనగణమన. ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి టి ఎస్. సౌందరరాజన్ 8.15 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలోవార్తలు. 6.05 మద్రాసు ఎ బదె, 6.30 గాలిదీగీలాలు వీణయకవిత దాకరిది 7.00 తెలుగులోవార్తలు 7.15 కమలాగోపాలే గాత్రం 7.45 చిత్రగానం, 8.15రేడియో న్యూస్‌రీల్ 8.25ఇతర ప్రాంత సంగీతం 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలోవార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

బాల్ ఠాకరే, మనోహర్ జోషీల విడుదలకు హైకోర్టు ఉత్తరువు

బొంబాయి, ఏప్రిల్ 27 — శివసేన నాయకులు బాల్ ఠాకరే, మనోహర్ జోషీలను విడుదలచేయాలని బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ వి. ఎమ్. తార్కుండే, శ్రీ డి. ఏ. మోర్ మొన్న మధ్యాహ్నం ఆదేశించారు.

నిర్బంధితులు ఎదిన రాజకీయేతర హెబియస్ కార్పస్ పిటిషన్లను విచారణ జరిపిన న్యాయమూర్తులు నిర్బంధితులను విడుదల చేయాలని ఆదేశించారు.

పిటిషనర్ల న్యాయవాది అభ్యర్థనపై న్యాయమూర్తి శ్రీ తార్కుండే పిటిషనర్ల ఉత్తరువును ప్రకటించారు.

తీర్పు పూర్తి అయేవరకు ఆగకుండా ఉత్తరువు జారీచేయాలని పిటిషనర్ల న్యాయవాది కోరారు.

బొంబాయిలో అల్లర్ల సంబంధంగా బాల్ ఠాకరే, జోషీలను ఏప్రిల్ తొమ్మిదిన అరెస్టు చేశారు.

బొంబాయి కర్ణాటక ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరిని ప్రభుత్వోద్యోగులుగా పరిగణించవలసిందిగా విద్యాశాఖమంత్రి శ్రీ కె. వి. శంకర్ గౌడ 25 వ తేదీన చెప్పినట్టు హుబ్లీ వార్త.

"అభినవ ధన్వంతరి దేవ"
డా॥ యేలేశ్వరపు శ్రీరాములుగారి
అనుభవ పశువైద్య చింతామణి
600 పేజీలు : వెల : రు. 12 లు.
పశువుల పాలిట కల్పవృక్షము
పశువైద్యులకు అత్యవసరాల మందులు మా వద్ద దొరకును.
కోళ్ళ పరిశ్రమ వెల : రు. 3.00.
పోలీసు పాలకర్తృతికి
పొసు వెల : రు. 3.00.
సహదేవ పశువైద్య పార్మసీ
మాచర్ల పేట, తెనాలి.

పోలారం వద్ద ఆందోళన కారులపై పోలీసు లాఠీచార్జి

తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం తీవ్ర నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27— పోలారం వద్ద, సహకారంతోపాటు, వేల సంఖ్యలో సమావేశమైవున్న తెలంగాణా ఆందోళన కారులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం తీవ్రంగా ఖండించినట్టు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లి కార్జున్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

(తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం, ప్రజాసమితి సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మే నెల ఒకటవ తేదీన రాష్ట్రమంతా సమావేశాలు జరిపి, తమ అభ్యర్థనలను ప్రభుత్వానికి సమర్పించాలని నిర్ణయించినట్టు తెలిపారు.)

తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం, ప్రజాసమితి సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మే నెల ఒకటవ తేదీన రాష్ట్రమంతా సమావేశాలు జరిపి, తమ అభ్యర్థనలను ప్రభుత్వానికి సమర్పించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఈ ఊరేగింపు రాజభవన్ వరకు సాగిన తరువాత గవర్నర్‌కు ఒక వినతిపత్రం సమర్పిస్తారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు మే దినోత్సవాన్ని విజయవంతం చేయాలనీ, తమ అభ్యర్థిత్వాన్ని విద్యార్థులు ధైర్యస్థైర్యాలతో పూనికతో సహకరించాలని శ్రీ మల్లికార్జున్ అభ్యర్థించారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్, ఏప్రిల్ 27—జాంబాగ్ వద్ద మొన్న తెలంగాణా పండగ దినోత్సవం జరిగిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎదిపిదుంది తెలంగాణా మంత్రుల దిష్టిబొమ్మలను బహిరంగంగా తగులబెట్టారు. ఎట్టణపు తాగనల్ల ద్యాడీలు ధరించి ఊరేగింపు జరిపారు.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 వ సెక్షను ఉల్లంఘించిన కారణంగా పండాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. బుచ్చిరెడ్డి, [illegible] రామిరెడ్డి, శ్రీరాములు, [illegible] ముప్పిపల్ కౌన్సిలర్లతోపాటు [illegible] మంది సత్యాగ్రహుల బృందాన్ని అరెస్టుచేసి హైదరాబాద్ సెంట్రల్ జైలుకు పంపారు.

హుజూరాబాద్‌లో నిరశనదీక్ష కొనసాగింపు

ప్రత్యేక తెలంగాణాకై కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్‌లో ఈ నెల 14 వ తేదీన ప్రారంభించిన నిరాహారదీక్ష ఇంకా కొనసాగే పుట్టు తెలంగాణా ప్రజాసమితి పంపిన వార్త నిన్న తెలిపింది.

పోలీసు లాఠీచార్జి

తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం తీవ్ర నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27— పోలారం వద్ద, సహకారంతోపాటు, వేల సంఖ్యలో సమావేశమైవున్న తెలంగాణా ఆందోళన కారులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం తీవ్రంగా ఖండించినట్టు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లి కార్జున్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

(తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం, ప్రజాసమితి సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మే నెల ఒకటవ తేదీన రాష్ట్రమంతా సమావేశాలు జరిపి, తమ అభ్యర్థనలను ప్రభుత్వానికి సమర్పించాలని నిర్ణయించినట్టు తెలిపారు.)

ఈ ఊరేగింపు రాజభవన్ వరకు సాగిన తరువాత గవర్నర్‌కు ఒక వినతిపత్రం సమర్పిస్తారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు మే దినోత్సవాన్ని విజయవంతం చేయాలనీ, తమ అభ్యర్థిత్వాన్ని విద్యార్థులు ధైర్యస్థైర్యాలతో పూనికతో సహకరించాలని శ్రీ మల్లికార్జున్ అభ్యర్థించారు.

ప్రతిఫలమిచ్చే పథకాల

ప్రెసిడెంట్ డిగోల్

1972 తర్వాత పదవీ విరమణ చేయగలడట

పారిస్, ఏప్రిల్ 27— ప్రెసిడెంట్ డిగోల్ మొన్నరాత్రి ఒక ప్రకటన చేస్తూ 1972 డిసెంబర్‌లో తన పదవీ కాలపరిమితి పూర్తియైన తర్వాత తిరిగి అధ్యక్షుడనవ్వ కోరోనని ఉద్ఘాటించాడు.

ఆదివారంనాడు జరగనున్న రిఫరెండంలో మెజారిటీ తనకు వ్యతిరేకంగా వోటు చేసిన పక్షంలో వెంటనే రాజీనామా చేయగలనని ప్రెసిడెంట్ డిగోల్ పునరుద్ఘాటించాడు.

రిఫరెండం తనకు అనుకూలంగా వున్న పక్షంలో పదేళ్ళ క్రితం తాను చేపట్టిన కార్యక్రమాన్ని పదవీ కాల పరిమితి పూర్తయ్యేవరకు కొనసాగించగలనని ఆయన విశదం చేశాడు.

కాంగ్రెసు సంస్థను బలపరచడానికి కృషి

(1 వ పేజీ తరువాయి)

కేంద్రానికి సూచించినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు వెల్లడించాడు.

ఇదే పద్ధతి ప్రకారం పైరీనీస్ పర్వతాల ప్రాంతంలో రోవిమెట్ యూనియన్‌లో జపాన్ సహకరిస్తున్నట్టు ఆయన పేర్కొన్నాడు.

గ్రామాభ్యుదయ కృషి

గ్రామ ప్రాంతాలలోని ప్రజల నుంచి అవరోధాలను చూరగొనడంలో ఎన్నికల్లో రాలేదని పార్టీ విశ్వసించకూడదని కాంగ్రెసు వాదులను హెచ్చరిస్తూ గ్రామాభ్యుదయ పథకాలను శ్రమతరంచేసేవయత్నాలను బలపరచాలని శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశాడు.

పూర్వ సంస్కరణల జ్ఞానాలను కాంగ్రెసు ప్రతిభ్యాలు సమర్థంగా అమలుపరచలేదన్న విషయాన్ని అంగీకరిస్తూ గ్రామీణ ప్రజల శ్రేయోభివృద్ధికి అమోదించిన అన్ని జ్ఞానాలను అమలుపరిచడానికి కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలో తక్షణం చర్యలు గైకొనాలని ఆయన కోరాడు.

వ్యవసాయాభివృద్ధి ప్రాధాన్యాన్ని పేర్కొంటూ మాట్లాడుతూ నేటి పాడుపడిన పరిస్థితి తగిన స్థానాన్ని పొందకపోవడం విచారకరమని ఆయన అన్నాడు. గ్రామ ప్రాంతాలలో వ్యవసాయం ఆధారంగా గల లక్షలు పరిశ్రమలను స్థాపించాలని ఆయన సూచించాడు.

కేంద్రం-రాష్ట్ర సంబంధాలు

కేంద్రం-రాష్ట్ర సంబంధాల గురించి ఏడ్కిడిన విచారాన్ని ప్రస్తావిస్తూ పశ్చిమ బెంగాల్, కేరళలలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు సమస్యను గొరాలు కొండంతలుగా చిత్రించి, ప్రజలను ఉద్రేక పూరితులను చేయడం ద్వారా తమ పట్ల కేంద్ర పక్షపాత దృక్పథం వ్యవహరిస్తున్నదనే భావాన్ని స్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నట్లు శ్రీ నిజలింగప్ప విమర్శించాడు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి చేస్తున్న ప్రయత్నం ఇది అని ఆయన నిరసించాడు.

తెలంగాణా ఆందోళనను గురించి, ఇటీవల బొంబాయి నగరంలో శివసేన సాగించిన దౌర్జన్యకాండను గురించి ప్రస్తావిస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు దారితప్పి సమైక్య భావానికి రోది పయనగిలవేమోనని భావించి, వాటిని స్థాపించడం జరిగింది. ప్రస్తుత భాషాప్రాతిపదికన బదులు ఆర్థిక ప్రయోజనాలు ప్రాతిపదికపై దేశాన్ని పునర్నిర్మించడం జాతీయత కాగలదేమోనన్న ఆలోచన తనకు తరచుగా ఇటీవల వస్తున్నదని శ్రీ నిజలింగప్ప తెలిపాడు.

ప్రత్యేక రాష్ట్రోద్యమం వల్ల కలుగగల ప్రమాదాలను గుర్తించాలని తెలంగాణాలోని కాంగ్రెసు వాదులను, ఇతరులను కోరుతూ ఆంధ్రప్రదేశ్ సమైక్యాన్ని పరిరక్షిస్తూ తెలంగాణా ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించగల పరిష్కారాలను కనుగొనడం సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ నిజలింగప్ప వ్యక్తం చేశాడు.

కాంగ్రెసు వాదులు వ్యక్తిగత ప్రయోజనాల కంటె సంఘ శ్రేయస్సును అధికంగా భావించాలని ఆయన కోరాడు.

గాంధేజీ శతజయంత్యుత్సవ సంవత్సరం హరిజనులకు విద్యాదిగా చిత్తశుద్ధితో పాటుపడడం ద్వారా దాదాపు స్వయితికి కృషి చర్యలు చర్యించాలని ఆయన కోరాడు.

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన ఇండియా ప్రభుత్వం నియమించిన ఇరిగేషన్ కమిషన్ ప్రథమ సమావేశానికి ఢిల్లీలో కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు (ఎడమనుంచి మూడవవారు) ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రావుకు కుడిప్రక్కన శ్రీ జైన్

శ్రీ బాజ్‌పాయ్ అధ్యక్షోపన్యాసం

[1 వ పేజీ తరువాయి]

చూస్తూంటే ఈ విధ్వంసం వెనుక వర్గధోరణులు ప్రేళ్ళూని వున్నాయని అవగాహన అవుతున్నది.

ప్రపంచ పరిస్థితి

రష్యా, కమ్యూనిస్టు చైనా మధ్య సరిహద్దు తగాదా, మాస్కో, పెకింగ్‌లలో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి అవకాశాలు చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం అవుతున్నాయి. ఇదు పుతు సన్నిహితుడు ఎడ్గార్ స్నో చర్చలు, సింగపూరు నుంచి లిటన్ చైనాలోగిన పిదప ఏర్పడ్డ సమస్యలు ఇవన్నీ మన విదేశ మంత్రిత్వశాఖను కదలించి వేస్తాయి, పైగా దాని రాజకీయ విధానాలను పూర్తి పరిశీలించేందుకు తప్పక ఒత్తిడి తెస్తాయి. అయితే, కొత్తదిల్లీ, నిరిప్తంగానే. అనకేమ పట్టినట్టు ఎప్పటి మాదిరిగానే వున్నది.

అస్పృశ్యత

మూఢనమ్మకాలు, సంకుచిత ఆలోచనా ధోరణులనుంచి హిందూ సమాజాన్ని విడిపించేందుకు, దక్కాలాంతరాలలో సమైక్యంగా వుంచేందుకు దేశవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని లేవదీయవలసి వుంది.

మధ్యంతరం ఎన్నికలు

1967 సార్వత్రిక ఎన్నికలు కాంగ్రెస్ గుత్తాధిపత్యాన్ని అంతమొందించేసుకునాంది పలికాయి. ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికలలో ఎంజాబ్, పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్ తీవ్ర అపజయాన్ని ఎదుర్కొన్నది. బీహార్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చిల్లర పార్టీల దయా దాక్షిణ్యంపై ఆధారపడివున్నది. ఉత్తర ప్రదేశ్‌లో కూడా స్పష్టమైన మెజారిటీ సంపాదించడంలో కాంగ్రెస్ విఫలమైంది.

మరొకవైపున ప్రాంతీయ మతసంబంధమైన ఎజెండా మధ్యంతరం ఎన్నికలలో పన విజయం పొందడం ఆందోళన కలిగిస్తున్నది.

కేంద్రం, రాష్ట్రాల సంబంధాలు

కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాల మెరుగుదలకు రాజ్యాంగంలోని 263వ అధికరణలో పేర్కొనిన రీతిగా అంతరాష్ట్రీయ సంఘాన్ని నెలకొల్పాలని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

అయితే ఇంత వరకు ఇట్టి సంఘాన్ని నెలకొల్పకపోవడం రాష్ట్రాలు అవాస్తవమైన వాదాలను సృష్టించడానికి ప్రోత్సాహం కలుగుతుందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం ఈ సూచనను పూర్తిగా తిరస్కరిస్తున్నది. అయితే ఇటీవలి లేనందున ఏ వివాదాలు ఉత్పన్నం కాలేదు. ఇటి సంఘం లేనందున కేంద్రం, రాష్ట్రాలు ఈ విషయంలో తమ దృక్పథాలను గోరంతలు కొండంతలు చేస్తున్నవి.

వ్యవసాయక పన్నులు

వ్యవసాయక పన్నులను ప్రస్తావిస్తూ వ్యవసాయక ఉత్పత్తిలో అభివృద్ధి సాధించడానికి కృషిని అధికతరం చేయడానికి బదులు ఉత్పత్తిని నిరుత్సాహపరచే చర్యలను కేంద్ర ప్రభుత్వం గైకొంటున్నదని జనసంఘ్ నాయకులు అన్నారు.

"రసాయనిక ఎరువులపైన, పంపుసెట్లు, వ్యవసాయ సంపదపై పన్నుల ప్రతిపాదనలు "వ్యవసాయక పన్నుల్ని" పాతిపెడ్డాలు అని ఆయన అన్నాడు.

చరుర్థ పంచవర్ష ప్రణాళిక

చరుర్థ పంచవర్ష ప్రణాళికను ప్రస్తావిస్తూ ఆర్థిక స్వయంపోషకత్వాన్ని అది మూర్తీభవించి వుండాలని, అయితే గత మూడు ప్రణాళికల పరిణామ క్రమంలో వున్న లోపాలనే కనిపిస్తున్నదని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

తెలంగాణా అన్యాయాలు

తెలంగాణా అభివృద్ధి విషయంలో జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ తెలంగాణా రాకడికి వాదులు కూడా దీనికి దాన్యులేనని వాదువడని వ్యామోహంలో పడిప్రాంతం ప్రజల అభిప్రాయం పట్ల దృక్పథం వహించారని ఇప్పుడు చూపుతున్న ఉదేశాన్ని, ఉత్సుకతను కడచిన 15సంవత్సరాలలో ఈ రాజకీయవాదులు ప్రదర్శించి వున్నట్లయితే పరిస్థితి ఇంత విషమంగా తయారీచేదికాదని ఆయన అన్నాడు.

"తెంగాణా సమస్య పరిష్కారానికి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం స్థాపించడం నుంచి వాగ్దానంచేసిన రక్షణలను రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లేదా ప్రాంతీయ సంఘానికి నూరిచ్చి అధికారాలు సమకూర్చడం వరకు ఏన్నో సూచనలు జరిగాయి. అయితే వీటిని ఆమోదించేముందు, ఇవి అవలు ప్రజలకు సంతృప్తి నిస్తాయా? వీటిని అంగీకరించడంవల్ల మిగతా దేశంపై వీటి ప్రభావం ఎలా వుంటుంటన విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలి"

ఈ విషయంలో నా ఉద్దేశాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తమ పదవికి వెంటనే రాజీనామా చేస్తే సమస్యా పరిష్కారానికి అనువైన వాతావరణం నెలకొనగలదు. అయితే ముఖ్యమంత్రి తమ పదవినుంచి వైదొలగే బదులు లేదు. అందువల్లనే పోర్పాటు ధోరణి మరింత ప్రబలుతున్నది.

ప్రాంతీయ అసమానత్వంవల్ల ప్రజలలో చెలరేగుతున్న అసంతృప్తి తెలంగాణా ఒక్కదానికి పరిమితమై లేదు. దేశంలోని పెక్కు ప్రాంతాలలో ఇట్టి ఆశాంతి పెచ్చు పెరిగివున్నది. ఏదో లైదా ఈ అగ్ని పర్వతం బద్దలు కావచ్చు.

13 వ జాతీయ కర్షక సదస్సు

మే 7 నుంచి 10 వ తేదీవరకు బొంబాయిలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27 — 13 వ జాతీయ రైతుల సదస్సు మేనెల 7వ తేదీనుంచి పదవ తేదీవరకు బొంబాయిలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కృషిక్ సమాజ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చేరెడ్డి రామిరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ సదస్సు కృషిక్ సమాజ్ నిర్వహిస్తున్న అయిదవ జాతీయ వ్యవసాయక ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారు.

అఖిల భారత రైతులు ఈ సదస్సుకు హాజరయేందుకు వీలుగా కన్సెషన్ రైలును రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు.

విశాఖపట్నంలో బుద్ధజయంతి

విశాఖపట్నం, ఏప్రిల్ 27— వచ్చేనెల రెండవతేదీ సాయంత్రం అయిదు గంటలకు ఇక్కడి రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాల్‌లో ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలరు శ్రీ ఎల్. బుల్లయ్య అధ్యక్షతన ఆంధ్ర బౌద్ధ సమాజం ఆధ్వర్యాన బుద్ధ జయంత్యుత్సవం జరుగుతుందని కన్వీనరు శ్రీ ఎం. అర్జునరావు తెలియచేశారు. సమాజం ప్రెసిడెంటు శ్రీ వారణాసి సూర్యభానుగణపతి మూర్తి సభను ప్రారంభిస్తారు. పెక్కుమంది ప్రముఖులు ఉపన్యసిస్తారు.

కోపరేటివ్ సంస్థల పునర్వ్యవస్థీకరణ

తమ రాష్ట్రంలో తలపెట్టినట్టు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి రాష్ట్రపతి ముఖ్యమంత్రి వివరణ

నెల్లూరు జిల్లా నెల్లూరు, ఏప్రిల్ 27— సాంఘిక వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలు ఆశించిన ఫలితాలను తీర్చడానికి అనుగుణంగా గ్రామీణ ప్రజానీకం స్థాయిలో కోపరేటివ్ సంస్థలను పునర్వ్యవస్థీకరణ చేసేందుకు తలపెట్టినట్టు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సమర్పించిన వివేదికలో తెలియజేశారు.

విశేష వ్యవసాయ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేయడంలో భూమి అభివృద్ధి బ్యాంకుకి ప్రముఖ పాత్ర వహించగలదని భావిస్తున్నట్లు కూడా ఆ వివేదికలో తెలియజేశారు.

ఈ లక్ష్యంలో, మార్కెటింగ్, యాజమాన్య స్థాయిలలో ఆ సంస్థలను ఎలక్ట్రిఫై చేయ తలపెట్టినట్టు ఆ వివేదికలో వివరించారు.

ఉత్పత్తి ప్రాధాన్యత దృష్ట్యా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే బాధ్యత కోపరేటివ్ సంస్థలపై మరింత ఎక్కువగా ఉంటుందని ఆ వివేదికలో వివరించారు.

1967 వ సంవత్సరం జూన్ నెలలో ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానం విషయం ప్రస్తావించి, 1967లో వ్యవసాయ దాదులనుంచి గోధుమ, వరి కొనుగోలు ప్రభుత్వమే మొత్తంగా తీసుకున్నదని, అందుమూలంగా శ్రీనగర్, జమ్మూలలో పూర్తిరేషన్ ఇవ్వడానికి ఇతరప్రదేశాలలో పెక్కింటిలో చౌకధరల దుకాణాలు ప్రారంభించేందుకు వీలుకలిగిందని. ఈ దుకాణాల ద్వారా పరిమిత ధరలకు అహార ధాన్యాలు సరఫరా చేయడం జరిగిందని శ్రీ సాదిక్ తెలియ జేశారు.

రాష్ట్ర, కేంద్ర శాసన సభ్యులకు సమాన వేతనం

కృష్ణాజిల్లా జనసంఘం అధ్యక్షుని సూచన

బందరు, ఏప్రిల్ 27— కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు వేతనం సమానంగా వుండాలని ఆందోళన పుట్టుచు. కేంద్ర, రాష్ట్ర శాసనసభ్యులకు, మంత్రులకు వేతనం ఒకే విధంగా వుండాలని కృష్ణా జిల్లా భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ వి. వి. ఆదాయులు అభిప్రాయపడుతున్నారు.

వారిమధ్య వివక్షతచూపితే ప్రజాస్వామ్యం దుర్బరా చేసినట్లే అవుతుందని ఆయన అన్నారు. శాసనసభ్యులకు ఎక్కువ మొత్తంలో జీతా లివ్వడం దేశానికి మైన ఇండియా లిరి చలేదని చెప్పారు.

వర్ధమాన దేశాల అభివృద్ధికి సంపన్న రాజ్యాల సహాయం

"ఎకేఫ్" వార్షిక సమావేశం తీర్మానం

సింగపూర్, ఏప్రిల్ 27— వచ్చే జనవరిలో అనిచిన్ దేశాల అభివృద్ధికి సంబంధించిన ఒక తీర్మానాన్ని ఆసియా, దూర ప్రాచ్య ఆర్థిక వ్యవహారాల ఆసంఘం ఆమోదించింది.

అయితే, ఈ తీర్మానంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు పాల్గొనలేదు.

పన్ను ఉపయం ఎగవేత దేశాలు ఈతీర్మానం ప్రకారం పరస్పరం సంప్రదించవలసి వుంటుందని పథకాలకు అత్యంతరం చెప్పినవి.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయం చేసేందుకు అభివృద్ధిచెందిన దేశాలు మొత్తం జాతీయ ఉత్పత్తిలో కొంతభాగాన్ని కేటాయించాలని ఈ సమావేశంలో ఒక థీసిస్ సూచిస్తున్నది.

అయితే దానిపై ఆస్ట్రేలియా ప్రతినిధి పర్ లారెన్స్‌సన్ మాట్లాడుతూ వర్ధమాన దేశాలు సహకారం చేయడం కాయ ముందుగా వాగ్దానం చేయవలసిన చెప్పారు.

ఇజ్రాయెల్ పెట్రోల్ గిడ్డంగులపై ఆరబ్ గెరిల్లాల దాడులు

కయిరో, ఏప్రిల్ 27— సినాయ్‌లో ఇజ్రాయెల్, పెట్రోల్, ఆయుధ గిడ్డంగులపై విన్న తెల్లవార రూమున ఆరబ్ రిపబ్లిక్ సైనికులు దాడిచేసినట్టు సైనిక ప్రతినిధి ప్రకటించాడు.

సూయెజ్ కాల్వ తూర్పు ఒడ్డునగల ఇజ్రాయెల్ స్థావరాలపై ఈ విధంగా దాడి చేయడం ఇది అయిదవసారి అని ఆ ప్రతినిధి వెల్లడి చేశాడు.

ఇంతకు ముందు సినాయ్ గెరిల్లా దళాలు మూడు దాడులు చేసినట్టు ఆయన వివరించాడు.

ఇజ్రాయెల్ ప్రకటన

సూయెజ్ కాల్వ పశ్చిమ తీరానగల తమ స్థావరాలపై ఆరబ్ రిపబ్లిక్ దళాలు కాల్పులు జరిపినవని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి విన్న రాత్రి టెల్ అవీవ్‌లో ప్రకటించాడు.

నూడు కిలోమీటర్లు గల సూయెజ్ కాల్వ పొడవునా ఈ కాల్పులు జరిగినట్టు అతడు తెలియచేశాడు.

ఆరబ్ రిపబ్లిక్ సైనికులు భారత కాలమానం ప్రకారం విన్న సాయంత్రం 5-30 గంటలనుంచి మూడుగంటలపాటు కాల్పులు జరిపినట్టు ఇజ్రాయెల్ సైనికాధికారి వెల్లడించాడు.

టోర్గాన్ నది అవతలి వైపునుంచి బిటాలియన్ పట్టణం పై ఆరబ్ గెరిల్లాదళాలు దాడిచేసినట్టు ఆయన వివరించాడు. ఆ పోలాలో ప్రేలడంవల్ల ఎట్టి నష్టం సంభవించలేదని, ఇజ్రాయెల్ సైనికులు రాత్రి కాల్పులు జరిపారని ఆ ప్రకటనలో వివరించాడు.

ఏప్రిల్ 28 న "అస్సాం బంద్"

జయప్రదం చేయాలని అయిదు రాజకీయ పార్టీల విజ్ఞప్తి

గౌహతి, ఏప్రిల్ 27— ఉత్తరపరిహద్దు రైల్వేలో డివిజనల్ పథకం అమలుకు వ్యతిరేకంగా ఈనెల 28 వ తేదీ 12 గంటలు "అస్సాం బంద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అస్సాంలోని అయిదు రాజకీయ పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేసినవి.

ప్రజాసోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టు యూనిటీ సెంటర్ కలసి ఈవిజ్ఞప్తి చేశాయి.

కేరళలో కాంగ్రెస్ పార్టీల విలీనం

ఉభయపక్షాల ప్రతినిధుల మధ్య చర్చల ప్రారంభం

నెల్లూరు కార్యనగర్, ఏప్రిల్ 27— కేరళ ప్రదేశ్ కాంగ్రెసును కేరళ (తిరుగుబాటు) కాంగ్రెసును విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రదేశ్ కాంగ్రెస్ నుంచి కొన్ని సంవత్సరాల క్రితం కొంత మంది వీడిపోయి కేరళ కాంగ్రెసును ఏర్పాటు చేశారు.

ఆ రెండు పార్టీల ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. పార్టీని ఇనుపచేయడానికి తమ పాత తగాదాలను మరిచిపోయి ఐక్యం కావటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆ ప్రతినిధులు కాంగ్రెస్ అధిష్టాన వర్గ సభ్యులను తెలుసుకొని తెలియచేశారు.

కేరళలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అటువంటి ఐక్యతకు ఇంక ఏ మాత్రం ఆలస్యం జరగకూడదని ఉభయపక్షాల ప్రతినిధులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప పలికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, వాస్తవానికి కేరళలో ఒకటిగా పని జరుగుతున్నదని వ్యాఖ్యానించారు.

మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం. డి. పాటిల్ శేషం చూపిన బ్రిటన్, అమెరికా, జపాన్‌లలో పదివారాలపాటు సందర్శించిన అనంతరం ఆదివారం ఉదయం స్వగృహానికి తరలి వచ్చారు.

బిన్నీ డ్రిల్లులు టస్సూరులు

బిన్నీ డ్రిల్లులు టస్సూరులు
చాలాకాలం మన్నుతాయి.
అందుచేత లక్షలకొద్దీ
జనం దీన్నే వాడతారు.
వాటిని వుపయోగించారు వాటి
విలువ వారికే తెలుసు.
మీ సంగతేమిటి?

కావలసినవి తీసుకోండి:
అంబాసిడర్ . A7781 & U7791 . BS 600 BS603R & U3397 . BT73 & BT75 . డ్రిల్లులు-తెలుపుచేసినవి, కాకి మరియు అనేక వర్ణఛాయలలోనూ ఫ్లెయిన్‌వెమన్ . రాయల్‌స్టు.

AUTHORISED STOCKIST OF BINNY FABRICS

ఈ సైన్‌బోర్డు గల దుకాణంలో బిన్నీ అధికారిక నియుక్త రీటయర్లు మీ అవసరాలు తెప్పించుకోండి.

బిన్నీ - బట్టలకు పెట్టినది పేరు

BY-6976

జామా రబ్
శక్తివంతమైనది - రక్షణ కల్గించునది
బాధ నివారిణి
60 సంవత్సరములు
అతిచవే ఉపయోగించి చూడండి
జామా-ఆయింట్-రబ్-ఇన్-హోల్ తలనొప్పి జలుబు
కారవర్గ రోగాలకు
అమలో పా. బాక్స్ 118, సికింద్రాబాద్ పో. బాక్స్ 16460, బొంబాయి-16

నేడు ఏప్రిల్ 28వ తేదీ, 1969 ఉదయం 10.30 గంటలకు
ఆంధ్రా బ్యాంకువారు
ఆంధ్రప్రదేశ్‌లో తమ
100 వ బ్రాంచిని
బాలాజీనగర్, తిరుపతిలో
ప్రారంభించుచున్నారు
(తిరుపతిలో 2వది; ఇండియాలో 122వది)

ప్రారంభకులు
లోకసభ స్పీకరుగా వ్యవహరించిన
శ్రీ యం. అనంతశయనం
అయ్యంగారు.

మా సేవలందుకొనువారు:
• కర్షకులు
• కార్మికులు
• ఉత్పత్తిదారులు
• వాడుకదారులు
• ఉద్యోగులు
• ఇతర ప్రజలు అనగా మీరు.

THE ANDHRA BANK LTD
ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
(ఆంధ్రప్రదేశములో అధికమైన బ్రాంచీలుగల బ్యాంకు)
కేంద్ర కార్యాలయము:
సుల్తాన్ బజారు, హైదరాబాద్
కె. గోపాలరావు, చైర్మన్

యం. వి. సుబ్బారావు,
జెనరల్ మేనేజరు

POSAB1146TE

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Naral Venkateswara Rao.